విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్: పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 14-08-2025 | సంపుటి: 11 | సంచిక: 190 | పేజీలు: 8 | వెల: రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# అరచాకం నుంచి బయటపడుతున్న పులివెందుల

## ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి
## మీడియా చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు




అమరావతి,ఆగస్ట్13: పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకం నుంచి బయట పడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే స్థితి వచ్చిందన్నారు. 11 మంది పోటీ చేయడం, రెండు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్జరగడం ఇందుకు నిదర్శనమని అన్నారు. పార్టీ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిచ్చారు. వైయస్ హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నారు. ఆయన వైఖరి ఏలాంటిదో ప్రజలకు తెలిసిందే. నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితి నుంచి 11 మంది పోటీ- చేశారు. రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా?శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు సమన్వయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

## పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
## కృష్ణా నది, బుడమేరులకు వరద ఉధృతి
## అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

విజయవాడ,ఆగస్ట్13: తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాబోయే మూడు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయవాడలో భారీ వర్షాలు



బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఓ ఘటనలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు.

# బిహార్ ఓటరు సవరణపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

ఢిల్లీ: బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై సుప్రీంకోర్టులో వాడీవేడీ వాదనలు జరిగాయి. ఈ నేపథ్యంలో సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. గుర్తింపు కార్డులపై ఈసీ నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈసీ 11 గుర్తింపు పత్రాలను ఆమోదించడం.. ఓటరుకు ప్రయోజకరంగానే ఉందని తెలిపింది. 11 ధ్రువపత్రాల్లో ఒక్క డాక్యుమెంట్ చూపించినా సరిపోతుందని చెప్పుకొచ్చింది.ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్ విచారణ కొనసాగించారు. గతంలో బీహార్‌లో నిర్వహించిన సమ్మరీ రివిజన్‌లో ఏడు ధ్రువపత్రాలను మాత్రమే అనుమతించారని పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరుకు అనుకూలంగానే కనిపిస్తోందన్నారు. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికి అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి తీసుకుంటున్నారని అని ధర్మాసనం పేర్కొంది.అనంతరం పిటిషన్ తరుపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు.



# ఎపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం



అమరావతి,ఆగస్ట్13: ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా బుధవారం నలుగురు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ నూనేపల్లి హరినాథ్, జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్ లు ప్రమాణస్వీకారం చేశారు. వీరందరితో హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీజే నలుగురు న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు. జస్టిస్ కిరణ్మయి, హరినాథ్, సుమతి, విజయ్ లు 2023 అక్టోబర్ 21 న హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా నియమితులయ్యారు. అయితే వారి పదవీ కాలం అక్టోబర్ 20 న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వారిని హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలంటూ ఇటీ-వల సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ పరిణామంతో హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తుల సంఖ్య మొత్తం 24కి చేరింది.

# సింధు నీటిని ఆపితే..

## భారత్‌కు పాక్ ప్రధాని తీవ్ర హెచ్చరికలు

న్యూఢిల్లీ: దాయాది పాక్ బుద్ధి కుక్క తోక వంకరలా ఉంది. ఆపరేషన్ సిందూర్‌తో దాయాదికి భారత్ గట్టి గుణపాఠం చెప్పినా పాక్ నేతల్లో మాత్రం మార్పు రావడం లేదు. తమ వక్రబుద్ధిని చాటుకుంటున్నారు. పదేపదే న్యూఢిల్లీతో కయ్యానికి కాలుదువ్వుతున్నారు. ఇప్పటికే ఆదేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ మరో కీలక నేత బిలావల్ భుట్టో భారత్‌కు అణు హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ దేశ ప్రధాని



షెహబాజ్ షరీఫ్ కూడా వారితో చేరిపోయారు. సింధు జలాల విషయంలో న్యూ ఢిల్లీకి కీలక హెచ్చరిక చేశారు.పాకిస్థాన్‌కు చెందిన ఒక్క నీటి చుక్కను కూడా భారత్?గుంజుకునేందుకు అవకాశం ఇవ్వబోమని హెచ్చరించారు. 'మీరు మా నీటిని నిలిపివేస్తామని బెదిరిస్తున్నారు. మీరు అలాంటి చర్యకు ప్రయత్నిస్తే.. మీకు ఎప్పటికీ మర్చిపోలేని గుణపాఠం నేర్పుతాం' అని అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. సింధు జలాలు పాకిస్థాన్ జీవనాడి అని, అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారం పాక్ హక్కుల విషయంలో రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

## శాంతిభద్రతలు లేవనడానికి జడ్పీటిసి ఎన్నికలే నిదర్శనం
## పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్‌కు సహకరిస్తే ఎలా
## వైకాపా ఏజెంట్లు లేకుండానే ఎన్నికల నిర్వహణ
## ఇంత దిగజారుడు వ్యవహారం ఎక్కడా చూడలేదు
## చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు
## రామాకృష్ణా అనుకుంటూ గడపాల్సిన వయసులో ఇదేనా
## మీడియా సమావేశంలో వైకాపా అధినేత జగన్ విమర్శలు

అమరావతి,ఆగస్ట్13: ఏపీలో శాంతిభద్రతలు లేవనడానికి.. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా దాడులే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సాక్షాత్తూ కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపించడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇక ఇవే చివరి ఎన్నికలని,రామాకృష్ణా అనుకుంటూ కాలం గడపాల్సిన వయసులో ఇంత అరాచకమెందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు. ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది. రాష్ట్రంలో ఎలాంటి పరిస్తితులున్నాయో చెప్పడానికి పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ. పోలింగ్ బూత్ లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- లేరు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- బూత్ లలో లేకుండా చేసి రిగ్గింగ్ చేసుకున్నారు. పోలీసుల ప్రోద్బలంతో రిగ్గింగ్ చేసుకున్నారు. దేశంలో పోలింగ్ బూత్ ఏజెంట్లు- లేకుండా ఎన్నికలు జరిగింది ఇక్కడే .పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్. నకిలీ ఓటర్లను గుర్తించడం, అభ్యంతరాలను తెలియజేయడం , పోలింగే వివరాలను తెలుసుకోవడం వంటి బాధ్యతలుం టాయి. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఫామ్ -12 ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల నుంచి ఫామ్ -12 ను పోలీసులు,టిడిపి వాళ్లు లాక్కున్నారు. పోలింగ్ ఏజెంట్లు- లేకుండా ఎన్నిక జరగడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. ప్రజాస్వామ్యం ఇంతలా దిగజారిపోయిన పరిస్థితులు ఏపీలోనే చూస్తున్నాం. ఎన్నిక ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీల్ పై కూడా ఏజెంట్ సంతకం తీసుకుంటారు. ఇవన్నీ ఎన్నికలో జరిగాయా?. ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని ఎన్నికలు అంటారా?.. అని ప్రశ్నించారు. ఇదే తరహాలో ఎన్నికలు జరిపితే హాస్యాస్పదమే అవుతుంది. ఇంతటి దానికి ఎన్నికలు జరపడం దేనికి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇది వాళ్ల విధానం అంటూ దుయ్యబట్టారు. ఒకప్పుడు బందిపోట్ల పేరు చెబితే వినిపించే చంబల్ లోయను మరిపించేలా చంద్రబాబు పులివెందుల ఎన్నిక జరిపారరి విమర్శలు గుప్పించారు. సాక్షాత్తూ



పోలీసులు దగ్గరుండి ప్రోత్సహించారు. చంద్రబాబుకు ఇదే నా ఛాలెంజ్.. ప్రజలు మీకు ఓటు- వేస్తారనే నమ్మకం ఉంటే ఎన్నికలను రద్దు చేయండి. కేంద్ర బలగాల సమక్షంలో ఎన్నిక జరపండి.. ప్రజాస్వామ్యంలో మీకు ఓట్లు- వేసే అవకాశం లేదు. ప్రతీ బూత్ లో వెబ్ కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం మీకుందా?. ఎవరెవరు బయటి నుంచి వచ్చారు.. ఎవరెవరు బూత్ లను ఆక్రమించుకున్నారో ఆధారాలిస్తా. అడ్డగోలు రాజకీయాలు చేసే వాళ్లను మోసగాడు అంటారు. ఏ ఎన్నిక జరిగినా ఆ ఊర్లో ప్రజలే అక్కడ ఓటేస్తారు ... గతంలోనూ అదే జరిగింది. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు పోలింగ్ బూత్ లను మార్చేశారు. పోలింగ్ బూత్ లు మార్చడం వల్ల నాలుగు వేల ఓట్ల పై ప్రభావం పడింది.

# భారీ వర్షాలతో అప్రమత్తమైన ప్రభుత్వం

## అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత
## జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశం




అమరావతి,ఆగస్ట్13: ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడన ప్రభావంతో గురువారం కోస్తా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒక వేళ.. ఎటు-వంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి ఆమె కీలక సూచనలు చేశారు. ఇక సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలో ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు. వరద ప్రవాహం కారణంగా.. మొదటి ప్రమాద హెచ్చరిక వరకు నీరు చేరే అవకాశం ఉందన్నారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక ప్రమాద ప్రాంతాల్లో తప్పని సరిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేయాలన్నారు. లోతట్టు- ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని సూచించారు. హోర్డింగ్స్, శిధిలావస్థలో మరోవైపు భారీ వర్షాలు, అల్ప పీడనం ఏర్పడిన వేళ.. సోషల్ మీడియాలోని వదంతులను నమ్మవద్దంటూ ప్రజలకు ఆమె కీలక సూచన చేశారు. చాలా అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రఖర్ జైన్, కోస్తా జిల్లాల కలెక్టర్లతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

గురువారం 14-08-2025

## మోడీ తర్వాత ఎవరు...

గడిచిన 11 ఏళ్లలో బీజేపీ దేశంలో గతంలో ఎన్నడూ లేనంతం బలంగా మారింది. దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో సొంతంగా అధికారంలో ఉంది. మిత్రపక్షాల మద్దతుతో మరికొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఇక కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మూడోసారి మెజారిటీ రాకపోయినా.. అధికారం మాత్రం చేజిక్కించుకుంది. దీనికి కారణం మోదీ మేనియా.. ఇది ఎవరూ కాదనలేరు. మోదీ కారణంగానే బీజేపీ అనేక రాష్ట్రాల్లో అధికారం చేపట్టింది. కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చి రికార్డు సృష్టించింది. అయితే ఆర్ఎస్ఎస్ 75 ఏళ్లు దాటినవారు రాజకీయాల్లో రిటైర్ కావాలంటోంది. మోదీకి సెప్టెంబర్‌తో 75 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈనేపథ్యంలో మోదీ తర్వాత ఎవరు అన్న చర్చ దేశవ్యాప్తంగా జరుగుతోంది. 75 ఏళ్లు తప్పనిసరి కాదని బీజేపీ అంటోంది. విపక్షాలు మాత్రం ఆర్ఎస్ఎస్ నిబంధనలు గుర్తు చేస్తున్నాయి. కౌటిల్యుడు చెప్పినట్లు, ఒక వ్యవస్థ బలంగా ఉండాలంటే, ఒక నాయకుడి అనుపస్థితిలోనూ అది సమర్థవంతంగా నడవాలి. ఈ విషయంలో బీజేపీ సిద్ధంగా ఉందా? విపక్షాల్లో మోదీకి సమానమైన నాయకుడు ఉన్నాడా?నరేంద్ర మోదీ దేశవ్యాప్త ఆకర్షణ, రాజకీయ వ్యూహం, జనసామాన్యంతో సంబంధం కలిగి ఉండే సామర్థ్యం వంటి లక్షణాలతో బీజేపీకి తిరుగులేని నాయకుడిగా నిలిచారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన నాయకత్వం బీజేపీకి అఖండ విజయాలను అందించింది. అయితే, బీజేపీలో మోదీ స్థాయి నాయకత్వాన్ని అందించగల నేతలు లేరనే వాదన బలంగా వినిపిస్తోంది. అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్, నితిన్ గడ్కరీ, రాజ్‌నాథ్ సింగ్ వంటి నాయకులు ఉన్నప్పటికీ, వారెవరూ మోదీ జాతీయ ఆకర్షణ లేదా ఓటర్లను ఏకతాటిపైకి తీసుకురాగల సామర్థ్యం కలిగి లేరని విశ్లేషకులు భావిస్తున్నారు. అమిత్ షా రాజకీయ వ్యూహకర్తగా బలమైన నాయకుడు, కానీ మోదీ స్థాయి జనాదరణ లేదు. యోగి ఆదిత్యనాథ్ ఉత్తరప్రదేశ్‌లో బలమైన నాయకుడు, కానీ జాతీయ స్థాయిలో ఆయన ప్రభావం పరిమితం. నితిన్ గడ్కరీ, రాజ్‌నాథ్ సింగ్ సీనియర్ నాయకులైనప్పటికీ, వారు జాతీయ నాయకత్వానికి అవసరమైన ఆకర్షణను ప్రదర్శించలేకపోతున్నారు. మోదీ నాయకత్వం బీజేపీని ఒక వ్యక్తి కేంద్రీకృత పార్టీగా మార్చిందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చెప్పినట్లు, "మోదీ లేకపోతే బీజేపీకి 150 సీట్లు కూడా రావు" అనే వ్యాఖ్య ఈ వాస్తవాన్ని స్పష్టం చేస్తుంది. బీజేపీ సంస్థాగత నిర్మాణం బలంగా ఉన్నప్పటికీ, మోదీ స్థాయి నాయకుడు లేకపోతే ఆ పార్టీ ఓటర్లను ఆకర్షించడంలో సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది.విపక్షాల్లోనూ మోదీకి సమానమైన జాతీయ నాయకుడు కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా ప్రొజెక్ట్ చేస్తున్నప్పటికీ, ఆయనకు కాంగ్రెస్ కూటమిలోనే పూర్తి మద్దతు లేదు. మమతా బెనర్జీ వంటి కీలక నాయకులు రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా అంగీకరించడానికి విముఖత చూపిస్తున్నారు. రాహుల్ గాంధీ తనను తాను బలమైన నాయకుడిగా నిరూపించుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఆయన ఆలోచనా విధానం, కుల?మత రాజకీయాలపై దృష్టి సారించడం వంటివి బీజేపీ వ్యూహాలకు ఎదురు నిలవలేకపోతున్నాయి. మోదీ కంటే మెరుగైన పాలన అందిస్తానని నిరూపించడంలో రాహుల్ వెనుకబడి ఉన్నారు. ఇక విపక్షాల్లో ఇతర నాయకుల విషయానికి వస్తే అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ లేదా ఇతర ప్రాంతీయ నాయకులు, జాతీయ స్థాయిలో మోదీకి సవాలు విసిరే స్థాయి ఆకర్షణ లేదా సంస్థాగత మద్దతు కలిగి లేరు. ఈ నేపథ్యంలో, మోదీ రిటైర్మెంట్ తీసుకున్నా, విపక్షాల నుంచి బలమైన ప్రత్యామ్నాయ నాయకత్వం లేకపోవడం దేశ రాజకీయాల్లో నాయకత్వ సంక్షోభాన్ని సూచిస్తోంది.బీజేపీలో 75 ఏళ్ల తర్వాత రిటైర్మెంట్ అనే అప్రకటిత నియమం గతంలో అద్వానీ, ఉమా భారతి, వెంకయ్య నాయుడి వంటి నాయకులపై వర్తింపజేయబడింది. అయితే, ఈ నియమం బీజేపీ రాజ్యాంగంలో లేదు. మోదీ రిటైర్మెంట్‌పై బీజేపీలో ఎటువంటి చర్చ జరగడం లేదు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన "75 ఏళ్లు దాటితే సేవలు చాలు" అనే వ్యాఖ్య విపక్షాల్లో చర్చను రేకెత్తించినప్పటికీ, బీజేపీ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. రాజకీయ విశ్లేషకులు మోహిసినా కిద్వాయ్ చెప్పినట్లు, మోదీ స్వయంగా తప్పుకోకపోతే బీజేపీలో నాయకత్వ మార్పు చర్చకు రాదు. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో బలమైన నాయకత్వం అవసరమని ప్రజలు భావిస్తున్నారు. ఈ కారణంగా, మోదీ రిటైర్మెంట్ కోరుకునేవారు చాలా తక్కువ. ఎన్డీఏ మిత్రపక్షాలు, ముఖ్యంగా టీడీపీ, మోదీని సరైన సమయంలో ఉన్న సరైన నాయకుడిగా అభివర్ణిస్తున్నాయి.కౌటిల్యుడు చెప్పినట్లు, ఒక సంస్థ బలంగా ఉండాలంటే, ఒక నాయకుడి అనుపస్థితిలోనూ అది సమర్థవంతంగా నడవాలి. మోదీ ఈ విషయంలో విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి. ఆయన తన స్థాయి నాయకత్వాన్ని అందించగల వారసుడిని సిద్ధం చేయలేకపోయారని ఆరోపణలు ఉన్నాయి. బీజేపీలో ఇతర నాయకులు ఎదగకుండా చేయడం లేదా ఆ స్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించకపోవడం వల్ల మోదీ తర్వాత శూన్యత తలెత్తే అవకాశం ఉంది. ఇదే సమస్య విపక్షాల్లోనూ కనిపిస్తోంది, ఎందుకంటే వారు కూడా మోదీకి సమానమైన నాయకుడిని అందించలేకపోతున్నారు. 2029 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, నాయకత్వం ఒక కీలక అంశంగా మారే అవకాశం ఉంది.

## అగ్రదేశాల్లో భారత్ భయం




న్యూఢిల్లీ, ఆగస్టు 13, భారత్.. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటి. జీడీపీ పరంగా ఇండియా ప్రస్తుతం ఐదో స్థానానికి చేరింది. పదేళ్లలో ఐదు స్థానాలు ఎగబాకింది. ఇటీవలే జపాన్‌ను కూడా వెనక్కు నెట్టి నాలుగో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. 4.19 ట్రిలియన్ డాలర్ల నామినల్ జీడీపీతో ఈ స్థానం సంపాదించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనాల ప్రకారం, 2028 నాటికి భారతదేశం జర్మనీని అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవనుంది. ఈ ఎదుగుదలే ప్రపంచ దేశాలకు కటగింపుగా మారింది. భారత్ ఎదుగుదలను ఓర్వలేకపోతున్నాయి. అమెరికాకు అయితే మన ఎదుగుదల అస్సలు మింగుడు పడడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే అమెరికాలో భారత్‌అంటే వణుకు మొదలైంది.ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో యునైటెడ్ స్టేట్స్ 30.51 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో మొదటి స్థానంలో ఉంది, ఆ తర్వాత చైనా 19.23 ట్రిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలిచింది. జర్మనీ (4.74 ట్రిలియన్ డాలర్లు), భారతదేశం (4.19 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.19 ట్రిలియన్ డాలర్లు) తదుపరి స్థానాల్లో ఉన్నాయి. యూకే 3.84 ట్రిలియన్ డాలర్లు, ఫ్రాన్స్ 3.21 ట్రిలియన్ డాలర్లు, ఇటలీ 2.42 ట్రిలియన్ డాలర్లు, కెనడా 2.23 ట్రిలియన్ డాలర్లు, బ్రెజిల్ 2.13 ట్రిలియన్ డాలర్లతో తర్వాతి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్‌లు దేశాల ఆర్థిక బలాన్ని, వృద్ధి సామర్థ్యాన్ని సూచిస్తాయి.2025లో భారతదేశం 4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా జపాన్‌తో సమానంగా నాల్గవ స్థానంలో నిలిచింది. వ్యవసాయం, టెక్నాలజీ సేవలు, చేనేత పరిశ్రమ, వ్యాపార ఔట్‌సోర్సింగ్ వంటి రంగాలు భారతదేశ ఆర్థిక ప్రగతికి దోహదపడ్డాయి. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం, 2024?25, 2025?26లో భారతదేశ జీడీపీ వృద్ధి రేటు 6.2%గా ఉంటుంది, ఇది ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగవంతమైంది.ఇదిలా ఉంటే.. భారతదేశం నాల్గవ స్థానంలో ఉన్నప్పటికీ, తలసరి ఆదాయం 2,880 డాలర్లు (సుమారు రూ. 2.4 లక్షలు)గా ఉంది, ఇది జపాన్ (33,960 డాలర్లు)తో పోలిస్తే గణనీయంగా తక్కువ. అయితే, గత దశాబ్దంలో తలసరి ఆదాయం 188% పెరిగింది, 2015లో రూ. 86,647 నుంచి 2025లో రూ. 2.4 లక్షలకు చేరుకుంది. జనాభా వృద్ధి, ఉపాధి డిమాండ్, ఆర్థిక సంస్కరణలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి.గత 10 సంవత్సరాలలో భారతదేశ జీడీపీ వృద్ధి రేటు హెచ్చుతగ్గులను చవిచూసింది. 2020లో కోవిడ్ మహమ్మారి సమయంలో ?6.6% వృద్ధి రేటు నమోదైనప్పటికీ, 2021లో 8.68%కి గణనీయంగా పుంజుకుంది. 2023, 2024లో 8.2% వృద్ధి రేటుతో భారతదేశం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలిచింది.

? 2013: 6.39%
? 2014: 7.41%
? 2015: 8.00%
? 2016: 8.26%
? 2017: 6.80%
? 2018: 6.45%
? 2019: 3.74%
? 2020: ?6.60%
? 2021: 8.68%
? 2022: 7.00%
? 2023: 8.20%
? 2024: 8.20%

వృద్ధి రేటు నమోదైంది.

భారతదేశం 2027 నాటికి ?5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2028 నాటికి జర్మనీని అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవనుంది. ప్రభుత్వ సంస్కరణలు, శ్రామిక, వ్యాపార సౌలభ్యం, పెరుగుతున్న వినియోగం, పెట్టుబడులు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.భారత దేశ అభివృద్ధి వేగం.. ఇప్పుడు ప్రపంచంలోని సంపన్న దేశాలకు మింగుడు పడడం లేదు. అందుకే మనను తొక్కేయాలని చూస్తున్నాయ. రష్యా ఒక్కటే మనకు మద్దతుగా నిలుస్తోంది. ఇక అమెరికాకు నంబర్ స్థానానికి ముప్పు వస్తుందనే భయం నెలకొంది. అందుకే డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు భారత్‌ను చూసి జంకుతున్నారు. ఈ క్రమంలోనే మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా టారిఫ్‌లు విధిస్తున్నారు.

## భారీగా తగ్గిన ద్రవ్యోల్బణం

ముంబై, ఆగస్టు 13,సామాన్యులకు పెద్ద ఉపశమనం లభించింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఆహార ధరలు తగ్గడం వల్ల భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం జూలైలో 1.55 శాతానికి తగ్గింది. ఇది ఎనిమిది సంవత్సరాలలో కనిష్ట స్థాయి. గత ఆరు సంవత్సరాలలో ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టాలరెన్స్ బ్యాండ్ అయిన 2 శాతం నుండి 6 శాతం కంటే తక్కువగా ఉండటం ఇదే మొదటిసారి. జూన్ 2017 తర్వాత ఇది సంవత్సరానికి అత్యల్ప ద్రవ్యోల్బణ రేటు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం కూడా ఏప్రిల్‌లో 3.16 శాతం, జూలై 2024లో 3.54 శాతం నుండి తగ్గింది. 50 మంది ఆర్థికవేత్తలతో కూడిన రాయిటర్స్ సర్వే జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం 1.76 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది.రిటైల్ ద్రవ్యోల్బణంలో దాదాపు సగానికి సమానమైన ఆహార ద్రవ్యోల్బణం -1.76 శాతంగా ఉంది. గత నెలలో ఇది 1.06 శాతం తగ్గుదలతో పోలిస్తే, ఇది గణనీయంగా తగ్గింది. వర్షాకాలం అసమానంగా ఉన్నప్పటికీ, వసంతకాలంలో మంచి పంటలు భారతదేశానికి ఆహార ధరలను అదుపులో ఉంచడానికి సహాయపడ్డాయి. ఇది ఒక దశాబ్దానికి పైగా దేశంలో అతి ఎక్కువ కాలం ద్రవ్యోల్బణం తగ్గడానికి దారితీసింది.ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ (ఓఖఅ) రేట్లను 5.50 శాతం వద్దనే ఉంచి, ద్రవ్యోల్బణ అంచనాను మరింత అనుకూలంగా పేర్కొన్న దాదాపు వారం తర్వాత ఈ గణాంకాలు వెలువడ్డాయి. ఫిబ్రవరి నుండి వరుసగా మూడు రేటు కోతల తర్వాత ఈ విరామం వచ్చింది. ఈ కాలంలో, ఆర్‌బిఐ రెపో రేట్లను 1 శాతం తగ్గించింది. కమిటీ ఇప్పటివరకు తన వైఖరిని తటస్థంగా ఉంచుకుంది. ఇంధనం, విద్యుత్ ధరలు జూన్‌లో 2.55 శాతం నుండి జూలైలో 2.67 శాతానికి పెరిగాయి. ఇటీవల, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై 50 శాతం సుంకం విధించారు. ఇందులో 25 శాతం సుంకం అమలు చేశారు. ఆగస్టు చివరి వారంలో 25 శాతం సుంకం విధించారు. అటువంటి పరిస్థితిలో, వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయకూడదనే ఆర్‌బిఐ నిర్ణయం ఆర్థిక వ్యవస్థను పెంచుతుంది.ఆహార పదార్థాలు, ముఖ్యంగా కూరగాయల ధరలు అస్థిరంగా ఉండటంతో, 2026 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని కేంద్ర బ్యాంకు ఎంపీసీ గత వారం తెలిపింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు తగ్గాయని, అయితే రాబోయే సుంకాల వల్ల ప్రభావితమైన ప్రపంచ వాణిజ్యం ఒత్తిడిలో ఉందని ఆర్‌బిఐ తెలిపింది.2026 పూర్తి ఆర్థిక సంవత్సరానికి, ఆర్‌బిఐ కోర్ ద్రవ్యోల్బణం 3.1 శాతంగా ఉంటుందని అంచనా వేసింది, ఇది జూన్‌లో చేసిన 3.70 శాతం అంచనా కంటే తక్కువ. అయితే, వినియోగదారుల ధరల సూచిక 2027 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 4.9 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. ఇది ఆర్‌బిఐ లక్ష్యం 4 శాతాన్ని మించిపోతుంది. త్రైమాసిక వారీ అంచనాల గురించి మాట్లాడితే, ద్రవ్యోల్బణం రెండవ త్రైమాసికంలో 2.1 శాతం, మూడవ త్రైమాసికంలో 3.1 శాతం, నాల్గవ త్రైమాసికంలో 4.4 శాతంగా ఉంటుందని అంచనా వేయడం జరిగింది. ఎంపిసి కూడా కోర్ ద్రవ్యోల్బణం 4 శాతం వద్ద స్థిరంగా ఉందని భారత రిజర్వ్ బ్యాంక్ తెలిపింది

## తెలంగాణ కాంగ్రెస్ లో ముసలం



హైదారాబాద్, ఆగస్టు 13, టీ కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల టైంలో అంతా కలిసి పనిచేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. దీంతో ఇక ఇప్పుడు పదవుల లొల్లి మొదలైంది. ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ లొల్లికి మరింత ఆజ్యం పోసింది. మంత్రి పదవి ఆశించి భంగపడ్డ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీకి తలనొప్పిగా మారారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడంపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారాయి. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతోపాటు, రాష్ట్ర నాయకత్వం తనను అవమానిస్తోందని ఆయన ఆరోపిస్తూ, పలు సందర్భాల్లో పరోక్షంగా, ప్రత్యక్షంగా తన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదం తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలను మరింత తీవ్రతరం చేస్తోంది.రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన సమయంలో పార్టీ అధిష్ఠానం తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పదేపదే ప్రస్తావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడంతోపాటు, మునుగోడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తాను కీలక పాత్ర పోషించినా, హామీ నెరవేరలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యలను స్వాగతిస్తూ, రాష్ట్ర నాయకత్వం తనకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఈ ఆరోపణలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీనియర్ నేత జానారెడ్డి వంటి నాయకులపై పరోక్షంగా చేస్తున్నారు. మరోవైపు ఒకే కుటుంబం నుంచి ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వడంలో తప్పేమిటని ప్రశ్నిస్తున్నారు.రాజగోపాల్ రెడ్డి తాజాగా తన వాదనలో ఖమ్మం, నల్గొండ జిల్లాల మధ్య పోలికను తెరపైకి తెచ్చారు. ఖమ్మం జిల్లాలో 9 మంది ఎమ్మెల్యేలకు ముగ్గురు మంత్రులు ఉండగా, 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు కూడా ముగ్గురు మంత్రులు ఉండటంలో తప్పేమిటని ప్రశ్నిస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి తన వ్యాఖ్యలను కేవలం వ్యక్తిగత అసంతృప్తిగా పరిమితం చేయకుండా, మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి అన్యాయం జరుగుతోందనే కోణంలో మలిచారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడం వల్ల మునుగోడు అభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు ఆగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. "మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే, అది నాకు అన్యాయం జరిగినట్టే" అని ఆయన పేర్కొనడం ద్వారా, తన రాజకీయ లక్ష్యం పదవి కంటే ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు.రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీనియర్ నేత జానారెడ్డిపై ఆయన చేసిన విమర్శలు, సోషల్ మీడియా వేదికలపై ఆయన పరోక్ష దాడులు పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. జానారెడ్డిని "ధృతరాష్ట్రుడు"గా పోల్చడం, రేవంత్ రెడ్డి దీర్ఘకాల సీఎం పదవి వ్యాఖ్యలపై కౌంటర్ ఇవ్వడం వంటివి ఆయన ధోరణిని స్పష్టం చేస్తున్నాయి. అయితే, ఈ విమర్శలు పార్టీ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచడంతోపాటు, రాజగోపాల్ రెడ్డి రాజకీయ భవిష్యత్తును కూడా ప్రశ్నార్థకంగా మార్చాయి. పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.మంత్రి పదవి ఇస్తామన్న హామీపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని, పార్లమెంట్‌ఎన్నికల సమయంలో రెండోసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని.. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది.9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్లగొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా, ఇద్దరం అన్న దమ్ములం సమర్థులమే, ఇద్దరం గట్టివాళ్లమే, ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి. ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్న" అని వ్యాఖ్యానించారు.

## వీధి కుక్కల్ని తరలించడం సాధ్యమా

న్యూఢిల్లీ, ఆగస్టు 13, దేశరాజధాని ఢిల్లీలో ఒక్క వీధి కుక్క కూడా కన్పించరాదని, షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకంపనలు రేపుతున్నాయి. జంతు ప్రేమికులతో పాటు పలువురు సెలబ్రిటీలు సుప్రీం నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఇది ఆచరణ సాధ్యం కాదన్నారు మాజీ కేంద్ర మంత్రి మేనకాగాంధీ. ఢిల్లీ ఔఅఖీ పరిధిలో వీధికుక్కలను 8 వారాల్లో షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. పలువురు సెలబ్రిటీలు ఈ వ్యవహారంపై స్పందిస్తున్నారు. రాహుల్, ప్రియాంకతో పాటు మేనకాగాంధీ ఈ వ్యవహారంపై స్పందించారు. వీధి కుక్కలను షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దశాబ్దాల మానవీయ విలువల నుంచి ఇది వెనకడుగని సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు. ఈ నోరులేని జీవాలను తుడిచిపెట్టేయాల్సి రావడం సమస్యకు పరిష్కారం కాదని రాహుల్ అన్నారు.వాస్తవానికి కుక్కకాటు ఒక జాతీయ సమస్యగా మారింది. దీంతో ఢిల్లీకి సంబంధించి కీలక ఆదేశాలిచ్చింది అత్యున్నత న్యాయస్థానం. రేబిస్ వ్యాధితో మరణాల సంఖ్య పెరగడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని హుకుం జారీ చేసింది. కుక్కల తరలింపును అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే, ఎవరిపైనైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.సుప్రీంకోర్టు జంతుప్రేమికులకు చురకలంటించింది. ఆదేశాలకు వ్యతిరేకంగా మాట్లాడేవాళ్ల పిటిషన్లను విచారించబోమని కోర్టు స్పష్టం చేసింది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించక తప్పదన్నది ఆదేశాల సారాంశం. వీధికుక్కల తరలింపు ప్రదేశాన్ని కూడా గుర్తించామన్న సొలిసిటర్ జనరల్, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ తెచ్చుకోవడంతో షెల్టర్ పనులు ఆగిపోయాయి అన్నారు. రేబీస్ తో పోయిన ప్రాణాల్ని తిరిగి తీసుకొస్తారా? అని జంతు ప్రేమికుల్ని ప్రశ్నించింది సుప్రీంకోర్టు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా నో చెప్పింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ఆరునెలల్లోనే ఢిల్లీలో 35 వేల మంది కుక్కకాటుతో ఆస్పత్రిపాలయ్యారు. అందుకే, సుప్రీంకోర్టు సీరియస్ యాక్షన్‌కు ఆదేశిస్తూ తీర్పునిచ్చింది.

## తెరపైకి వామనరావు హత్య కేసు

కరీంనగర్ , ఆగస్టు 13,దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తెలంగాణ హైకోర్టు న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు, నాగమణి హత్య కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేయడంతో ఆ రోజు ఏం జరిగింది అనే విషయమై మళ్ళీ చర్చ ఊపందుకుంది. 2021 ఫిబ్రవరి 19న, ఒకవైపు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వేళ..ఉదయం మంథని కోర్టులో ఒక కేసు గురించి వచ్చి హైదరాబాద్ కు తన కారులో తిరిగి వెళ్తున్న క్రమంలో ఇరువురు దంపతులను దుండగులు రామగిరి పోలీసుస్టేషన్ పరిధిలోని నడిరోడ్డుపై దారికాచి అందరూ చూస్తుండగానే మారణాయుధాలతో దాడి చేసి దారుణంగా హతమార్చారు. ఈ దాడిలో నాగమణి అక్కడికక్కడే మృతిచెందగా, వామన్ రావు తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో కొట్టుకుంటుండగా గమనించిన కొంతమంది అతన్ని ఒక వాహనంలో పెద్దపల్లి ఆసుపత్రికి తరించగా అక్కడే ఆయన తుది శ్వాస వదిలారు. మంథని పెద్దపల్లి రహదారి మధ్య పట్టపగలు రద్దీగా ఉన్న సమయంలోనే జరిగిన ఈ హత్యాకాండ ను కొంతమంది ప్రయాణికులు మొబైల్ లో చిత్రీకరించారు. అలాగే దాడిలో తీవ్రంగా గాయపడి రోడ్డుపై సహాయం కోసం అర్థిస్తున్న వామనరావు కొనఊపిరితో ఉండగా తనపై దాడి చేసిన వారి వివరాలను వెల్లడించిన ఒక వీడియో కూడా అప్పుడు పెద్ద ఎత్తున వైరల్ అయ్యింది.ఈ కేసుకు సంబంధించి నిందితులను అరెస్టు చేసి విచారణ జరిపారు. అప్పటి ఐజీ నాగిరెడ్డి కేసు దర్యాప్తు జరిపి ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ సంఘటనపైరెండు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. వివిధ పార్టీల నాయకులు ఆందోళనకు దిగారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే, అప్పటి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మేనల్లుడు బిట్టు శ్రీను తో పాటు కుంట శ్రీను, చిరంజీవి ప్రధాన నిందితులుగా నిర్ధారించగా, వారికి సహకరించిన వారిని కోర్టుకు హాజరుపర్చారు.

# భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్

హైదరాబాద్ , ఆగస్టు 13, భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు?భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? ఇందులో కొత్తదనం ఏముంది? తెలుసుకుందాం.హైదరాబాద్ మహానగర వాసులను నిత్యం వేధిస్తున్న వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పూర్తి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పనులు దాదాపు పూర్తి అయ్యాయి. నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో పబ్లిక్ అండ్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినా ఎట్టకేలకు పూర్తి అయింది.మహానగర వాసులను




వేధిస్తున్న పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్ సమీపంలో ఉన్న హెచ్ఎంఆర్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తులలో ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. ఇందులో 10 అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం.. మరో ఐదు అంతస్తుల్లో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్‌లతో కూడిన థియేటర్ కూడా నిర్మించారు. పబ్లిక్, ప్రైవేట్ విధానంలో దాదాపు రూ. 100కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుని నిర్మాణం జరిగింది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలోనే తొలిసారిగా జర్మన్ పాలిస్ పార్కింగ్ విధానంలో, తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసేలా ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు మెట్రో ఎండీ ఔమీ రెడ్డి వివరించారు.ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 15 అంతస్తులు ఉంటాయి. ఇందులో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 అంతస్తుల్లో పార్కింగ్ సదుపాయం ఉంటుంది. మరో 5 అంతస్తులను కమర్షియల్ పర్పస్ కేటాయించారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో అన్ని రకాల సదుపాయా లు కలిగిన రెండు సినీ థియేటర్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11వ అంతస్తులో నగర వీక్షణ కోసం గ్యాలరీని ఏర్పాటు చేశారు. మొత్తం 10 పార్కింగ్ అంతస్తుల్లో 200 పైగా కార్లు, 200 వరకు టూ వీలర్ పార్కింగ్ చేయవచ్చని, ఈ ప్రాజెక్టు ద్వారా నగర ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందించనున్నామని అధికారులు అంటున్నారు.

# 80 మార్కులకే టెన్త్ పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 13, రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కీలక మార్పులు చేస్తున్నట్లు విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై తాజాగా యూటర్న్ తీసుకుంది. ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉంటాయని తెలంగాణ విద్యాశాఖ తాజాగా వెల్లడించింది. అయితే పదో తరగతి పరీక్షల్లో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని, 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులకు కేటాయించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.నిజానికి, పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నవంబర్‌లో ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం వంద మార్కులకు పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. అయితే ఈ నిర్ణయంపై సర్కార్ వెనక్కి తగ్గింది. పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. దీంతో 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ ఏడాదికి అసలు ఇంటర్నల్ మార్కులు ఉంటాయా? లేదా? అనే అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ మేరకు ప్రకటన జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులకు క్లారిటీ లభించింది. ఇటీవల ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ ఈ మేరకు పాత విధానాన్నే కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం



నిజామాబాద్, ఆగస్టు 13, పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పా లన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెం డు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారిం ది. పల్లెల్లో పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారాయి. వీధుల్లో చిన్న గుంత ఏర్పడినా పూడ్చేవారే కరువయ్యారు.ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నది. ఈగలు, దోమల బెడద పెరిగి వ్యాధులు వి జృంభిస్తున్నాయి. పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బంది కరంగా మారింది.గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి మండలంలో ప్రత్యేకాధి కారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది.పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు. గ్రామాల్లో, పలుచోట్ల వీధి దీపాలు చాలా రోజుల నుంచి వెలగడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లోని పరిస్థితి అధ్వానంగా తయారైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో, పల్లె, పట్టణ ప్రగతి పేరిట ప్రతినెలా జిల్లాకు రూ.12 కోట్ల నుంచి రూ.16 కోట్లు ఇచ్చి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టింది.గ్రామాలకు కేంద్రం నిధులు ఇచ్చినా ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆపలేదు. దాంతో రాష్ట్రంలోని పల్లెలు కొత్త రూపు సంతరించుకు న్నాయి. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు దారుణంగా మారాయి.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పద్దెనిమిది నెలలు దాటినా ఇటు రాష్ట్రం నుంచి అటు కేంద్రం నుంచి పంచాయతీల కు నిధులు రావడం లేదు. ఇటీవల కాంగ్రెస్ సర్కారు ఎంతో ఆర్భాటంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం నిర్వహించినప్పటికీ నయాపైసా ఇవ్వకపోవడంతో తూతూ మంత్రంగా జరిగిపోయింది. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా మురికి గుంతలు, చెత్తా చెదారంతో నిండిన వీధులు, పెరుగుతున్న పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి.మండలంలో 31 గ్రామ పంచాయతీలుండగా గ్రామ పంచాయతీలకు నెలనెల రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు జమ కాకపోవడంతో జీపీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది. అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించే వారు లేరు. సర్పంచులు లేక, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ గ్రామంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉంది సర్పంచుల పదవీ కాలం పూర్తయిన తర్వాత పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై పడింది. జిల్లాలోని ఆయా పంచాయతీల్లో సెక్రటరీలు చేసిన అప్పులు ఒక్కొక్కరివి రూ.50 వేల నుంచి రూ. లక్షల వరకు ఉన్నట్లు సమాచారం.ప్రభుత్వం ఇటీవల ఉద్యోగుల బదిలీలకు జీఓ తీసుకురావడంతో ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పంచాయతీ సెక్రటరీలు కూడా తమ అర్హతను బట్టి ఎక్కడి వెళ్లాలో వెతుక్కునే పనిలో, పడి బదిలీ అయ్యారు. మరోపక్క బదిలీ అయినా సెక్రటరీలు తాము ఖర్చులు చేసిన బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు సెక్రటరీలు మదనపడుతున్నారురోజు వారీగా చెత్తను తొలగించక పోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందడం లేదు. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతున్నాయో, ఎప్పుడు ఆరిపోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచులు ఉంటే తాము వారికి సమస్యలు తెలిపిన వెంటనే పరిష్కరించేవారని,ఇప్పుడు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందనిప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల బాగోగులు ప్రజా ప్రభుత్వ పాలనలో బాగుపడాలి. అంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రత్యేక అధికారుల పాలన నుండి స్థానిక సర్పంచ్ల పాలనలోకి చేరితే అధికారులకు ప్రజలకు సమన్వయంగా ఉంటుందని స్థానిక గ్రామ ప్రజలు పలువురు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనలో పరిపాలన కొనసాగుతుందని ప్రభుత్వం నుండి సమయానికి నిధులు రాకపోవడంతో కొన్ని సందర్భాలలో తమ చేతి నుండి డబ్బులు ఖర్చు చేసి గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులు చెత్త ట్రాక్టర్లు గాని త్రాగునీటి సమస్యకు గ్రామాలు గ్రామాలలో మోటార్ల రిపేర్ లు, పైప్ లైన్ మరమ్మత్తులు, వీధి దీపాలకు, పలు సమస్యలకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులుగా ఉన్న వారే చేతి నుంచి డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన తర్వాత తీసుకోవడం జరుగుతుందని మండల పరిషత్ అధికారి తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.c

# అలా అడ్డంగా బుక్ చేసేశాడు,...

హైదరాబాద్, ఆగస్టు 13, మేడం మీ బాంచన్.. నేను అంత ఇచ్చుకోలేను. అసలు ఆ భూమి మాకు వంశపారంపర్యంగా వస్తోంది. ఈ భూమికి సంబంధించి ప్రొసీడింగ్ కాపీ ఇవ్వడానికి ఇన్ని రోజులు మమ్మల్ని తిప్పిస్తున్నారు. ఇది మీకేమైనా న్యాయమా.. పైగా డబ్బుల కోసం మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు.. ప్రభుత్వ పరంగా జీతం తీసుకుంటున్నారు కదా.. జర మా పని చేయండి” అంటూ పదేపదే వారు బతిమిలాడారు. ఆయనప్పటికీ ఆ మేడంగారు వినిపించుకోలేదు. పైగా డబ్బులు ఇస్తేనే పనిచేస్తానని చెప్పింది. దీంతో వారికి ఒళ్ళు మండింది.15వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు వికారాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది. రెవిన్యూ సెక్షన్లో ఆమె కీలక అధికారిగా పనిచేస్తున్నది. నవీపేట మండలం తహసీల్దార్ కార్యాలయానికి ప్రొసీడింగ్ కాపీ పంపించాలని ఓ వ్యక్తి కొద్దిరోజులుగా సుజాత చుట్టు తిరుగుతున్నారు. అయితే ఆమె లంచం ఇస్తేనే ఆ కాపీ పంపిస్తానని చెప్పడంతో.. అతడు ఆమెను బతిమిలాడాడు. ఆయినప్పటికీ సుజాత ఒప్పుకోలేదు. పైగా తనని కలవడానికి అతడు వచ్చిన ప్రతిసారి తిరస్కారంగా సమాధానం చెప్పింది. దీంతో అతడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు చెప్పాడు. వారు సూచించిన విధంగా కెమికల్ కోటెడ్ కరెన్సీని మంగళవారం వికారాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో ఇచ్చాడు. అతని వద్ద డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా సుజాతను పట్టుకున్నారు.సుజాత రెవెన్యూ విభాగంలో కీలక హోదాలో పనిచేస్తున్నప్పటికీ.. ఆమె మీద విపరీతమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఓ ప్రాంతంలో పనిచేస్తూ.. అక్కడి రైతుల భూములకు సంబంధించిన దస్త్రాలు ఇవ్వడానికి ఆమె లంచం డిమాండ్ చేశారు. అప్పట్లో ఆ రైతులు రెవెన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు ఆమెపై చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ సుజాత పనితీరు మారలేదు. వికారాబాద్ లో కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆమె.. ప్రతి పనికి ఒక రేట్ ఫిక్స్ చేశారు. చివరికి ఏసీబీ అధికారులకు ఇలా దొరికిపోయారు. వికారాబాద్ కలెక్టరేట్లో ఏసీబీ అధికారులు చేసిన దాడుల్లో రెవెన్యూ అధికారి దొరకడం సంచలనం కలిగిస్తోంది. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా దాడులు చేస్తున్నారు. లంచాలు తీసుకుంటూ దొరికిపోతున్న అధికారుల్లో రెవెన్యూ శాఖకు చెందిన వారే అధికంగా ఉన్నారు. గతంలో పురుష అధికారులు మాత్రమే ఏసీబీ దాడుల్లో దొరికేవారు. కానీ ఇప్పుడు మగ అధికారులతో మహిళ అధికారులు పోటీపడుతున్నారు. లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోతున్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా రానున్న 72 గంటలు హై అలర్ట్

గోదావరిఖని :రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.

రాగల 72 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు.

వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత మరియు ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్ మరియు పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళరాదు.

చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు.

ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి.

స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్అండ్‌బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉదృతితో రోడ్లు తెగిపోయినా, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.

**అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**
**అత్యవసర సమయాల్లో డయాల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించండి.**

ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు.

వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి.

వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

# యూరియా కోసం రైతుల ఆరిగోస–హరీష్ రావు

సిద్దిపేట,యూరియా కోసం రైతులు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితి కల్పించాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై హరీష్ రావు మండిపడ్డారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తీరిన రైతులను చూసి అయన ఆగి రైతులతో మాట్లాడారు.హరీష్ రావు మాట్లాడుతూ రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యానించారు. ఎనిమింది మంది బీజేపీ ఎంపీ లు గెలిచి రాష్టానికి ఎరువుల కొరత తీర్చడం లో విఫలం అయ్యారనీ మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరత పై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదని అన్నారు.నాలుగు రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని రైతులు పడిగాపులుకాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీ లకు తగిన గుణపాఠం చెపుతారు. రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీ కి పోయాడు కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు ఎక్కువ పని తక్కువ అని ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డి కి తిట్ల మీద ఉన్న ద్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కెసిఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని అన్నారు. వెంటనే ఓటీపీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నాని అన్నారు.

# రెండేళ్లైనా ఇంకా ఎప్పుడు

## నామినేటెడ్ పదవ్వుల కోసం ఆరాటం

కరీంనగర్, ఆగస్టు 13, నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతలు ము మ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయి న నేపథ్యంలో నామినేటెడ్ పదవులను పూ ర్తిస్థాయిలో భర్తీ చేస్తారనే ఆశాభావం నాయకుల్లో ఉంది. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల సమ యాల్లో టిక్కెట్లకు పోటీపడి నాడు అధిష్టానం హామీ మేరకు ఉపసంహరించుకున్న నేతల్లో కొందరికి పదవులు దక్కాయి.చాలామంది నేతల్లో వారికిచ్చిన హామీని నెరవే ర్చుతారనే నమ్మకంతో ఉన్నారు. రాష్ట్ర స్థా యి కార్పొరేషన్ చైర్మన్ల కోసం కీలకమైన కార్పొరేషన్లలో డైరెక్టర్ పదవులతోపాటు, కీలకమైన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల కో సం ఆశావహులు ప్రయత్నాలు ప్రారంభించారు. దీంతో ఎవరికి పదవీయోగం కలుగు తుందనేది ఆసక్తిగా మారింది.సీఎం రేవంత్ రెడ్డి త్వరలో భర్తీ ఉంటుందని ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన మం త్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లచుట్టూ ఆ శావహులు ప్రదక్షిణలు చేస్తున్నారు. రా ష్ట్రంలోకాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లో క్సభ ఎన్నికలకు ముందు తొలిదశలో రాష్ట్రస్థాయి కార్పొరేషన్లకు పాలకమండళ్లను ని యమించింది. ఉ మ్మడి జిల్లా నుంచి మ హిళా కమిషన్ చైర్మన్ గా నేరెళ్ల శారద, ప్ర భుత్వ సలహాదారుగా అర్కాల వేణుగోపాల్, వక్ఫ్బోర్డు చైర్మన్ గా అహ్మద్ పాషా, సుడా చైర్మన్ గా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితోపాటు కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి గ్రంథాల య సంస్థ చైర్మన్లను నియమించారు. మొ త్తం ఏడుగురికి పదవులు దక్కాయి.జిల్లాలోని అందరు నాయకులతో సమన్వయం చేసుకునే సామర్థ్యం కలిగి ఉండడం, కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జిల్లాలో గత పదేళ్లుగా అధికారంలో లేకపోయినా పార్టీని నమ్ముకుని ఉం డడంతోపాటు అదేవిధంగాఅభ్యర్థుల విజ యం కోసం శ్రమించిన నాయకులు, బీసీ వర్గాల నుండి ప్రాధాన్యత లభిస్తుందని ఆశిస్తున్నారు. ఇ వారీగా సమావేశమై నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి పేర్లను సేకరించిరు.నియోజకవర్గానికి ఇద్దరి పేర్ల చొప్పున సీల్ కవర్ను పీసీసీ అధ్యక్షుడితోపాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనా క్షి నటరాజ్, సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు. రాష్ట్రస్థాయి చైర్మన్ పదవులు ఆశిస్తు న్నవారిలో మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మో హన్, బీసీ నాయకుడు వైద్యుల అంజన్ కు మార్, హుజూరాబాద్ నుండి పత్తి కృష్ణారెడ్డి, వేములవాడ నుంచి మనోహర్ రెడ్డి, సి రిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డిలు ఉన్నారు

# లిక్కర్ స్కాం 2వ చార్జ్‌షీటులో జగన్...?

విజయవాడ, ఆగస్టు 13, ఏపీలో మద్యం కుంభకోణం సృష్టిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని స్పష్టమౌతోంది. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో నమ్మలేని నిజాలు బయటపడుతున్నాయి. దాదాపు 40 మంది వరకు ఈ కేసులో నిందితులు. ఇప్పటివరకు 12 మంది అరెస్టు అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం తన రెండు ఛార్జ్ షీట్ ను సోమవారం విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసింది. 200 పేజీలతో కూడిన ఈ ఛార్జ్ షీట్లో ముగ్గురిపై కీలక ఆరోపణలు చేసింది. ప్రధానంగా ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప ఈ స్కాం లో కీలక పాత్ర పోషించినట్లు వెల్లడించింది. అయితే పలుమార్లు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పేరు ప్రస్తావించడం విశేషం.2019లో వైయస్సార్ కాంగ్రెస్అధికారంలోకి వచ్చింది. మద్యం పాలసీని మార్చింది. అప్పటివరకు ప్రైవేటు వ్యాపారులు మద్యం నిర్వహిస్తుండగా.. ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలను నడిపింది. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా మద్యం విక్రయాలను నియంత్రించింది. అప్పుడే అవినీతికి బీజం పడినట్లు తెలుస్తోంది. ఒక వ్యవస్థాగత సిండికేట్ ఏర్పాటు జరిగిందని.. సిట్ తన ఛార్జ్ షీట్ లో స్పష్టం చేసింది. ఇప్పటికే ప్రాథమిక ఛార్జ్ షీట్ నమోదు చేసిన సిట్.. తాజాగా ఏసీబీ కోర్టులో రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. అయితే ఇందులో అనేక కీలక అంశాలను బయటపెట్టింది. ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పల పాత్రను స్పష్టం చేసింది. ప్రతి దశలో అనైతికంగా అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయ అధికారి ధనుంజయ రెడ్డి జోక్యం చేసుకున్నారని చూపించగలిగింది.అయితే పక్కా ఆధారాలను సేకరించింది ప్రత్యేక దర్యాప్తు బృందం కాల్ డేటా రికార్డులు, గూగుల్ టేక్ అవుట్ ఫైల్స్, ల్యాప్టాప్ డేటా ఆధారంగా వీరి సంప్రదింపులు, అక్రమ లావాదేవీలను సిట్ గుర్తించింది. ఒక్కో లిక్కర్ కేసుకు 150 నుంచి 200 రూపాయల వరకు ముడుపుగా వసూలు చేసినట్లు.. నెలకు సుమారుగా 50 నుంచి 60 కోట్ల వరకు సేకరించినట్లు సిట్ పేర్కొంది. ఈ నగదు హవాలా లావాదేవీల ద్వారా దుబాయ్, ఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే మొత్తం వ్యవహారాలను వివరించే క్రమంలో.. ఛార్జ్ షీట్లో జగన్ పేరును పలుమార్లు ప్రస్తావించింది సిట్.మద్యం కుంభకోణంలో సూత్రధారి జగన్ అని స్పష్టం చేసింది ప్రత్యేక దర్యాప్తు బృందం. అనేక నిర్ణయాల్లో నాటి సీఎం జగన్ పాత్ర ఉందని తేల్చింది. మద్యం అమ్మకాల విధానాల్లో మార్పు ఆయన పనేనని స్పష్టం చేసింది. ఒక వ్యవస్థీకృతమైన విధానం ద్వారా మద్యం కుంభకోణానికి పాల్పడినట్లు స్పష్టం చేసింది ప్రత్యేక దర్యాప్తు బృందం. నేరుగా సీఎం సన్నిహితులకు మద్యం ముడుపులు అందాయని? ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ భారీగా ఆస్తులు సమకూర్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే మనీ లాండరింగ్ ద్వారా దుబాయ్ కంపెనీలకు ముడుపుల సొమ్ము చేర్చింది ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి అని



స్పష్టం అయింది. అయితే ఈ మొత్తం నిందితుల మధ్య ఫోన్ సంభాషణలకు సంబంధించిన సమాచారం కూడా సిట్ సేకరించింది. ఫోన్ల లొకేషన్ లతో కీలక సమాచారాన్ని రాబెట్టింది. ఫోరెన్సిక్స్ విశ్లేషణలతో నిర్ధారణ చేసుకుంది. మద్యం సరఫరా ఆర్డర్లు మార్చేసి? ఆధారాలను సైతం ధ్వంసం చేసినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం గుర్తించింది. అయితే అంతిమ లబ్ధిదారుడు జగన్ అని పరోక్షంగా సంకేతాలు ఇచ్చింది సిట్. తద్వారా మూడో ఛార్జ్ షీట్లో నేరుగా అప్పటి సీఎం జగన్ ప్రమేయాన్ని మరింత నిర్ధారించి? స్పష్టతనివ్వనున్నట్లు అర్థమవుతోంది.వైసిపి హయాంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ భారీగా అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 18 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండిపడగా.. 3500 కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారు అన్నది ప్రధాన ఆరోపణ. దీనిపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంచలన విషయాలను బయటపెడుతోంది. దాదాపు ఈ స్కాంలో 40 మంది నిందితులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 12 మంది నిందితులు అరెస్ట్ అయ్యారు. ఇటీవలే రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టు అయ్యారు. ముందుగా సూత్రధారి రాజ్ కసిరెడ్డి అరెస్టు కాగా.. తరువాత వరుస అరెస్టులు కొనసాగుతున్నాయి. అప్పటి సీఎంఓ కీలక అధికారి ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప వంటి వారు అరెస్టయ్యారు. అయితే వీరి ప్రమేయం విషయంలో ఎటువంటి సమాచారం బయటకు రాకున్నా.. ఏ 34 నిందితుడిగా ఉన్న వెంకటేష్ నాయుడు కు సంబంధించిన వీడియోలు వరుసగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటిని పరిశీలిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం మరింత లోతైన విచారణ కొనసాగిస్తోంది.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడే ఈ వెంకటేష్ నాయుడు. మద్యం కుంభకోణంలో ఈయన పాత్ర కీలకం అన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డి సూత్రధారి అయితే.. మద్యం కుంభకోణం ద్వారా కొల్లగొట్టిన సొమ్మును భద్రపరచడం, అప్పటి ప్రభుత్వ పెద్దలకు చేర్చడం వెంకటేష్ నాయుడు ప్రధాన విధిగా తెలుస్తోంది. అయితే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్టు సమయంలో తమకు ఏ పాపం తెలియదని.. ప్రభుత్వమే కక్ష సాధింపునకు దిగుతోందని సంచలన ఆరోపణలు చేశారు.

అయితే ఆయనకు సన్నిహితుడిగా భావిస్తున్న వెంకటేష్ నాయుడు తాజా వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో దర్శనం ఇస్తున్నాయి. భారీ డెన్ లు, నోట్ల కట్టలకు సంబంధించిన ఈ వీడియోలు హల్చల్ చేస్తున్నాయి. అంతటితో ఆగకుండా వెంకటేష్ నాయుడు విలాసవంతమైన జీవితానికి సంబంధించిన దృశ్యాలు కూడా కనిపిస్తున్నాయి. దీంతో సిట్ దర్యాప్తు మరింత లోతుగా కొనసాగే అవకాశం కనిపిస్తోంది.వెంకటేష్ నాయుడు కు సంబంధించిన వీడియో ఒకటి తొలుత వెలుగులోకి వచ్చింది. ఒక డెన్ లో భారీ నోట్ల కట్టలు లెక్కిస్తూ ఆయన కనిపించారు. అయితే తాజాగా ఆయన ప్రత్యేక విమానాల్లో విలాసవంతమైన ప్రయాణాలకు సంబంధించిన వీడియోలు కూడా బయటకు వచ్చాయి. ప్రత్యేక విమానాల్లో మద్యం కుంభకోణానికి సంబంధించి సొమ్మును తరలిస్తున్నట్లు కూడా కామెంట్స్ వినిపించాయి. మరోవైపు సినీనటి తమన్నా ప్రత్యేక సెల్ఫీ.. స్పెషల్ ఫైట్లో కనిపిస్తోంది. దీంతో యవ్వారం చాలా ఉంది అంటూ కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ నేత కవితతో సైతం వెంకటేష్ నాయుడు దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్నాయి. అయితే మద్యం కుంభకోణం ద్వారా కొల్లగొట్టిన సొమ్మును సేఫ్ జోన్ లో తీసుకెళ్లే బాధ్యత వెంకటేష్ నాయుడు దేనని ప్రచారం జరుగుతోంది. ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా వెంకటేష్ నాయుడు చుట్టూ విచారణ చేపడుతున్నట్లు తెలుస్తోంది.

## ఆదోని సర్కారీ స్కూల్ నో అడ్మిషన్స

కర్నూలు, ఆగస్టు 13, రాష్ట్ర విద్యా వ్యవస్థలో ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులతో రాష్ట్రంలో ప్రభుత్వ స్కూల్‌లలో అడ్మిషన్‌ను పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలకు బడి తెరిచిన నాటి నుంచి ప్రతి రోజు సిఫారసు లేఖలతో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను బడిలో చేర్చుకోవాలని క్యూ కడుతున్నారు. ఇప్పటికే 6 నుంచి పదో తరగతి వరకు పాఠశాలలో 1,725 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్కో గదిలో 120 మందికి పైగా విద్యార్థులు కూర్చుంటున్నారు. ఈ నేపథ్యంలో స్కూల్‌లో విద్యార్థులకు చోటు చాలక పోవడంతో స్కూల్ బయటన నో అడ్మిషన్ బోర్డు పెట్టారు.కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో సమూలమైన మార్పులు చేసి సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం వడ్డించడం తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్న అంతమందికి రూ.15 వేలు జమ చేయడంతో ప్రభుత్వ పాఠశాలలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆ పాఠశాలకు ఏటా పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరుగుతుండడం ఉపాధ్యాయులు, క్రమశిక్షణతో బోధన చేస్తుండడం, ఔఅఅ , క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుండడంతో తల్లిదండ్రులు ఆ పాఠశాలలో చేర్చేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు.రాష్ట్రంలో అత్యధికంగా విద్యార్థులు చదువుతున్న పురపాలక పాఠశాలల్లో ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు. 2025- 26 విద్యా సంవత్సరానికి 450 పైగా అడ్మిషన్లు చేసుకున్నారు. ఒక్క ఆరో తరగతి లోని 298 పైగా అడ్మిషన్లు అయ్యాయి. ఒక్కో తరగతి గదిలో 120 మందికి పైగా విద్యార్థులు కూర్చుంటున్నారు. తరగతి గదిలో కూర్చోడానికి కూడా స్థలం లేక కొంతమంది నేలపైనే కూర్చొని పాటలు వింటున్నారుఅయితే నెహ్రూ మెమోరియల్ హైస్కూల్లో నో అడ్మిషన్ల బోర్డులు పెట్టడంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించారు. 1725 మంది విద్యార్థులున్న ఈ హైస్కూలులో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని ఆయన అన్నారు.'నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్స్ క్లోజ్ చేశామని తల్లిదండ్రులకు నచ్చజెపుతున్నా, మా పిల్లాడి ఒక్కడిని చేర్చుకోండి సార్' అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామని చెబుతున్న హెడ్మాస్టర్ ఫయాజుద్దీన్, టీచర్లు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు అంటూ మంత్రి ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని ప్రతి స్కూలులో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలని.. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీర్చిదిద్దే రథసారధులు అని ఆయన అన్నారు

## ప్రైవేట్ స్కూళ్లలో ఫ్రీ అడ్మిషన్స్

కర్నూలు, ఆగస్టు 13, విద్యా హక్కు చట్టం కింద ఆంధ్రాలోని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్ల కేటాయింపు పరిధిని ప్రభుత్వం విస్తరించింది. గతంలో ఒకటో తరగతిలో ఉచిత సీట్లు కేవలం 3 కి.మీ పరిధిలో ఉన్న విద్యార్థులకు మాత్రమే లభించేవి. తాజాగా ప్రభుత్వం ఆ పరిధిని 5 కి.మీ వరకు పెంచింది. దీంతో మరింత మంది పిల్లలు ఉచితంగా చదివే అవకాశం పొందుతున్నారు. ఈ సీట్ల ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుంది. తల్లిదండ్రులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. మిగిలిన సీట్ల భర్తీ కోసం ప్రభుత్వం మూడో నోటిఫికేషన్ జారీ చేసింది. ఒకటో తరగతిలో 25% సీట్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో ఉన్న కొన్ని షరతులను ఈసారి సడలించారు.సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ లేదా రాష్ట్ర సిలబస్ పాఠశాలల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేయవచ్చు. అనాథ పిల్లలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, హెచ్ఐవీ బాధితులు, మైనారిటీలు, తక్కువ ఆదాయం గల ఓసీ విద్యార్థులకు ఇది మంచి అవకాశం. సీబీఎస్ఈ/ఐసీఎస్ఈ/ఐబీ పాఠశాలల్లో చేరాలనుకుంటే.. పుట్టిన తేదీ 2019 ఏప్రిల్ 2 నుంచి 2020 మార్చి 31 మధ్యలో ఉండాలి. రాష్ట్ర సిలబస్ పాఠశాలల్లో చేరాలనుకుంటే.. బర్త్ డేట్ 2019 జూన్ 2 నుంచి 2020 మే 31 మధ్యలో ఉండాలి. బలహీన వర్గాల బీసీ, మైనారిటీ, ఓసీ గ్రామీణ ప్రాంతాల కుటుంబాల వార్షిక ఆదాయం రూ.1.20 లక్షలకు మించకూడదు. పట్టణ ప్రాంతాల్లో అయితే రూ.1.44 లక్షలకు దాటకూడదు.పాఠశాల ఎంపిక కోసం సచివాలయం, ఎంఈవో ఆఫీసు, మీ సేవ కేంద్రాలు లేదా ఇంటర్నెట్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు. మొదట ఒక కి.మీ పరిధిలో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, ఆ తర్వాత 5 కి.మీ పరిధిలో ఉన్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుంటారు. ఎంపికైన విద్యార్థుల పేర్లు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు. తల్లిదండ్రుల ఆధార్ / ఓటరు ఐడీ / రేషన్ కార్డు లేదా ఇతర చిరునామా రుజువు పత్రాలు కావాల్సి ఉంటుంది. పిల్లల జనన ధృవీకరణ పత్రం కూడా ఉండాలి. దరఖాస్తులను ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు.. లిలిలి.ఇబవ.జీజూ.ఐనీల.తిని వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

## 17 తర్వాత డీఎస్సీ సర్టిఫికెట్లు

నెల్లూరు, ఆగస్టు 13, ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యాయి. క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ స్టాటస్ ఏంటో? జిల్లాలో, జోన్‌లో తాము ర్యాంకు ఎంతో ఉద్యోగం వస్తుందో రాదో అన్న చర్చ నడుస్తోంది. జిల్లా ఆయా సబ్జెక్టుల్లో టాప్ మార్కులు ఎన్ని కటాఫ్ ఎంత ఉండొచ్చు అనే వివరాలపై ఆరా తీస్తున్నారు. స్కోర్ కార్డును అధికారిక వెబ్‌సైట్‌లో పెట్టిన అధికారులు మరో రెండు రోజుల్లో మెరిట్ లిస్ట్ విడుదల చేసేందుకు అవకాశం ఉంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఎప్పటి నుంచి ఉంటుందో అనే విషయాలపై చర్చించుకుంటున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ అనేది జిల్లా స్థాయి, జోన్ స్థాయి అభ్యర్థుల కోసం నిర్వహించే పరీక్ష. ఉద్యోగాల నియామకం జిల్లాల వారీగా, జోన్‌ల వారీగా భర్తీ చేస్తారు. ఇదే విషయం నోటిఫికేషన్ టైంలోనే వెల్లడించారు. ఏ జిల్లాకు ఏ సబ్జెక్ట్ ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయ. ఏ జోన్‌లో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో స్పష్టంగా తెలియజేశారు. ఏ కేటగిరికి ఎన్ని ఉద్యోగాలు వస్తున్నాయి. నాన్ లోకల్ అభ్యర్థులకు ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో కూడా ముందే లెక్కలు వేసి చెప్పేశారు.సాధారణంగా పరీక్ష తర్వాత జరిగే ప్రక్రియ నోటిఫికేషన్ టైంలోనే జరిగిపోయినందున మెరిట్ జాబితా తయారు చేయడం పెద్ద సమస్యగా ఉండదు. న్యాయపరమైన చిక్కులు కూడా ఉండేందుకు అవకాశమే లేదు. కాబట్టి జిల్లా స్థాయి అధికారులు ఈ పని మీదే ఉన్నారు.టెట్ మార్కుల్లో మార్పులు చేర్పులకు అవకాశం ఇచ్చారు. ఇలా చేయడం ఇదే తొలిసారి. చాలా మంది టెట్ మార్కులు తప్పుగా వేశారని గుర్తించిన అధికారులు స్కోర్ కార్డు ప్రకటించిన తర్వాత కూడా టెట్ మార్కులు సవరణకు అవకాశం ఇచ్చారు. దీని కారణంగా ఫైనల్ స్కోర్‌లో మార్పులు జరగొచ్చు.ఇప్పుడు టెట్‌లో క్వాలిఫై కాని అభ్యర్థులు కూడా టెట్ క్వాలిఫై అయినట్టు చెప్పుకొని పరీక్షలు రాశారు. కొందరు తప్పుగా మార్కులు నమోదు చేశారు. వీళ్లందరికి మరో అవకాశం ఇచ్చేందుకు టెట్ మార్కులు ఎడిట్ ఆప్షన్ ఇచ్చారుతప్పులు సవరించుకోవడానికి గడువు ఇచ్చినందుకున ఆ తర్వాతే మెరిట్ లిస్ట్‌ను తయారు చేస్తారు. తప్పులు కరెక్షన్ చేసిన తర్వాత జిల్లా, జోనల్ స్థాయి మెరిట్ జాబితాను సిద్ధం చేస్తారు. అనంతరం వాటిని వెబ్‌సైట్‌లో పెట్టనున్నారు. అనంతరం ఆగస్టు 17 తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు సమయం కేటాయిస్తారు.సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన తర్వాత ఉద్యోగాలు వచ్చిన వారి పూర్తి జాబితాను అధికారులు వెబ్‌సైట్‌లో పెట్టనున్నారు. అలా ఫైనల్ లిస్ట్‌లో పేర్లు ఉన్న వాళ్లు కౌన్సెలింగ్ నిర్వహించి స్కూల్స్ ఎంచుకునే అవకాశం కల్పిస్తారు. ఆ ప్రక్రియ పూర్తి అయన తర్వాత వాళ్లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వనున్నారు. ఇది ఆగస్టు చివరి వారాంతానికి పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ముందుగా 17 నాటికి అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తామని అన్నారు కానీ అది ఇప్పుడు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు.

## అనకాపల్లి జిల్లాలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం.

అనకాపల్లి,అనకాపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. ఎస్.రాయవరం మండలం, గోకులపాడు వద్ద జాతీయరహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగివున్న చెత్త రిక్షాను, కూరగాయల ఆటో ను అంబులెన్స్ ఢీకొంది. ఘటనలో ఆటో నుజ్జు నుజ్జు అయింది. రిక్షా వాల్లు ఇద్దరికి స్వల్పగాయలు అయ్యాయి. ఆటో డ్రైవర్ కు తీవ్రగాయాలు కావడంతో ,ఆస్పత్రికి తరలించారు. అంబులెన్స్ చెన్నై నుండి కోల్ కత్తా కు డెడ్ బాడీ తో వెళుతుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీలో ఎల్ ఆర్ ఎస్

విజయవాడ, ఆగస్టు 13, తెలంగాణలో అమలులో ఉన్న లే ఔట్ రెగ్యూలరైజేషన్ స్కీమ్ ను ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అమలు చేస్తోంది. అనుమతి లేని లే ఔట్లలో ప్లాట్ కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ఇక నుంచి ఆ ప్రాపర్టీలను క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించింది. ఎల్‌ఆర్ఎస్ ద్వారా ప్లాట్లు రెగ్యూలరైజ్ చేసుకుంటే ఆ ప్రాపర్టీ యజమానులకు ఏ సమస్యా ఉండదు. అవసరమైతే వాటిని ఏ సమస్యా లేకుండా విక్రయించుకునే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది జూన్ వరకు పర్మిషన్ లేని లేఔట్లలో ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఎల్‌ఆర్ఎస్ పథకానికి అర్హులు అని ప్రభుత్వం తెలిపింది. అక్టోబర్ నెలాఖరు వరకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హులు.

2025 జూన్ 30 లోపు ఏపీలో అనుమతులు లేని లే ఔట్లలో ప్లాట్ కొని రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ఒఖీాకు అర్హులు.

- ఈ అక్టోబరు నెలాఖరు వరకు దరఖాస్తులు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుందిదరఖాస్త ప్రక్రియ: ఆన్‌లైన్‌లో దరఖాస్తు

? సమీపంలో ఉన్న లైసెన్సుతో ఉన్న టెక్నికల్ పర్సన్ (ఒఖ) ద్వారా లేదా

? మీరే సొంతంగా ఒఖీా పోర్టల్‌లో దరఖాస్తు చేయవచ్చు.

? అవసరమైన పత్రాలు: రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, లేఔట్ కాపీ మొదలైనవి అప్‌లోడ్ చేయాలి.

ఫీజు చెల్లింపు, డిస్కౌంట్

? కనీస మొత్తం ?10,000 చెల్లించాలి.

? మొత్తం ఫీజును 45 రోజుల్లో చెల్లిస్తే 10% డిస్కౌంట్ లభిస్తుంది.

? 45 నుంచి 90 రోజుల్లో చెల్లిస్తే 5% మాత్రమే రాయితీ.

? అదనంగా 14% ఓపెన్ స్పేస్ ఛార్జీలో 7% రాయితీ వర్తిస్తుంది.

ఒఖీా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ:

? మున్సిపల్ సిబ్బంది ఆ ప్రాంతాన్ని పరిశీలించి తాత్కాలిక లేఔట్ నమూనా తయారు చేస్తారు.

? కనీసం 30 అడుగుల రోడ్లు ఉండేలా లేఔట్ డిజైన్ చేస్తారు.

? అభ్యంతరాలతో పాటు ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తారు.

? అభ్యంతరాలేని ప్లాట్లకు మిగిలిన ఫీజు వసూలు చేసి వాటిని వెంటనే క్రమబద్ధీకరిస్తారు.

సీఆర్‌డీఏ పరిధిలో వర్తించదు

రాష్ట్రవ్యాప్తంగా అనుమతులు లేకుండా 13,667 లేఔట్లు ఏర్పాటయ్యాయని కూటమి ప్రభుత్వం అంచనా చేసింది. సీఆర్‌డీఏ పరిధిలోని 29 గ్రామాలకు ఎల్‌ఆర్ఎస్ స్కీమ్ వర్తించదు. లేఔట్ ప్లాన్ (ఒఖ) నంబర్ చెప్పి అనుమతుల వివరాలు సమీప టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో తెలుసుకోవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్‌లైన్ నంబర్ 79816 51881 లో సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

ఒఖీాతో కలిగే ప్రయోజనాలు:

- ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు పొందొచ్చు.
- హౌసింగ్ లోన్లకు బ్యాంకులు అంగీకరిస్తాయి.
- ఫీజు, ఓపెన్ స్పేస్ ఛార్జీలపై 14 శాతం డిస్కౌంట్లు లభిస్తాయి.
- లే ఔట్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధ్యం.

తెలంగాణలో 2020లో ఈ స్కీమ్ తీసుకురాగా, పర్మిషన్ లేని లేఔట్లలో ప్లాట్లు కొని ఇబ్బందులు పడుతున్న వారి నుంచి మంచి స్పందన లభించింది. రాయితీ ఇస్తామని చెప్పడంతో తెలంగాణలో లక్షల మంది ఎల్‌ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో లేఔట్లకు పర్మిషన్ రాగా, కొన్ని చోట్ల ఇంకా రిజిస్ట్రేషన్ సమస్యలు, లేఔట్ల క్రమబద్ధీకరణ సమస్యలు ఇంకా అలాగే ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులపై చర్యలు తీసుకుని వాటిని క్రమబద్ధీకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కేవలం జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రమే పరిష్కారం లభించగా.. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిసిందే.

## ఆగష్టు 19 - 21 తేదీల్లో అమరావతిలోని ఎస్వీ ఆలయంలో పవిత్రోత్సవాలు

తిరుపతి,అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆగష్టు 19 - 21వ తేదీ వరకు పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని మహా నగరం అమరావతి ( వేంకటపాలెం)లో టిటిడిచే నిర్మింపబడి, కొలువుతీరి వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు ప్రప్రథమంగా లోక కల్యాణార్థం, సర్వలోకహితార్థం శ్రీ వేఖానస భగవచ్ఛాస్త్రరీత్యా పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు.ఆగష్టు 18వ తేదీ సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణం జరుగనుంది. ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఆచార్య ఋత్విక్ వరణము, సేనాధిపతి ఉత్సవం, మృతస్సంగ్రహణం నిర్వహిస్తారు.ఆగష్టు 19న ఉదయం పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ఠ అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు.ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.

## శ్రావణమాసంలో పెరిగిన చికెన్, మటన్ ధరలు

విశాఖపట్టణం, ఆగస్టు 13, ఆంధ్రప్రదేశ్‌లో శ్రావణమాస శోభ కనిపిస్తోంది.. మహిళలు పూజల్లో, వరలక్ష్మి వ్రతాల్లో బిజీగా ఉన్నారు. అయితే ఆనవాయితీ ప్రకారం శ్రావణమాసంలో చికెన్ రేట్లు, గుడ్ల రేట్లు తగ్గాలి.. కానీ ఈసారి విచిత్రంగా ధరలు పెరిగాయి. ఏపీలోని పలు జిల్లాల్లో చికెన్ ధరలు గత శ్రావణ మాసంతో పోలిస్తే పెరిగాయట. ఫారం దగ్గర కిలో కోడి మాంసం ధర మాత్రం రూ.220కి చేరింది. రెండు వారాల కిందట ఈ ధర రూ.170 మాత్రమే ఉందంటున్నారు. శ్రావణమాసంలో కోళ్లను మాంసం కోసం అమ్మడంతో గుడ్ల ఉత్పత్తి మరింత తగ్గింది.. ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల కోళ్లు తక్కువ గుడ్లు పెడుతున్నాయి. శ్రావణ మాసంలో రేట్లు పెరగడానికి.. ఉత్పత్తి తగ్గడానికి తోడు రాష్ట్రంలో శుభకార్యాలు ఉండటమే కారణం అంటున్నారు.ఇక కోడిగుడ్ల విషయానికి వస్తే.. ఫారం దగ్గర గుడ్డు ధర రూ.5.10కి చేరింది. అయితే ఈ నెల మొదట్లో దీని ధర రూ.4.60గా ఉంది అంటున్నారు. ఇక షాపుల విషయానికి వస్తే.. గుడ్డు రూ.6.50 నుంచి రూ.7 వరకు అమ్ముతున్నారు. గుడ్ల ఉత్పత్తి తగ్గడం వల్ల ధరలు పెరిగాయని రైతులు అంటున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండటం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం అంటున్నారు. గుడ్ల ధరలు పెరుగుతుండటంతో రైతులు కోళ్లను అమ్మడానికి ఇష్టపడటం లేదు. తూర్పుగోదావరి జిల్లా నుండి ఇతర ప్రాంతాలకు గుడ్లు, మాంసం ఎగుమతి అవుతాయి. గతంలో రోజుకు కోటి గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. కానీ ఇప్పుడు ఫారాలు తగ్గడంతో 80 లక్షల గుడ్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయివీటికి తోడు కోళ్ల పరిశ్రమకు దాణా ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోందట. నెల రోజుల క్రితం రూ.30 ఉన్న సోయా ధర ఇప్పుడు రూ.42 దాటింది అంటున్నారు. మొక్కజొన్న, వరినూక ధరలు కూడా పెరిగాయి.. ఇథనాల్ పరిశ్రమల్లో వీటి వాడకం పెరగడంతో ఈ పరిస్థితి వచ్చింది అంటున్నారు. కోళ్లు, చేపలు, పశువుల దాణా ధరలు పెరిగాయి.

# డయాబెటిస్ ఉంటే కొబ్బరినీళ్ళు తాగొచ్చా?



కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి నీళ్లలో ఉండే హైడ్రేటింగ్ లక్షణాలు మరియు పోషక పదార్థాలు మన శరీరానికి కావలసిన శక్తినిస్తాయి. అయితే, మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగొచ్చా? కొబ్బరి నీళ్లు తాగితే షుగర్ పెరుగుతుందా? వంటి అనుమానాలతో ఉంటారు . కొబ్బరి నీళ్లు తాగితే మధుమేహ వ్యాధిగ్రస్తుల రక్తంలో చక్కెర పెరుగుతుందా? తెలుసుకోవాలంటే ఈ కథనాన్ని చదవండి. కొబ్బరి నీళ్ళలో ఫుల్ పోషకాలు కొబ్బరి నీరు తక్కువ కేలరీలు కలిగి ఉంటుంది. కొబ్బరి నీళ్లలో సహజ చక్కెరలు, ఎలక్ట్రోలైట్లు మరియు ఖనిజాలు ఉంటాయి. ఇది పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ అ ని అందిస్తుంది. ఈ పోషకాలు మొత్తం ఆరోగ్యానికి మద్దతుని ఇస్తాయి. డయాబెటిస్ లేనివారికి కొబ్బరి నీళ్ళు మంచి పోషకాలతో కూడిన పానీయం. అయితే మధుమేహంతో బాధపడే వారు మాత్రం కొబ్బరి నీళ్ల విషయంలో కాస్త జాగ్రత్తగానే ఉండాలి. రక్తంలో చక్కెరపై ప్రభావం కొబ్బరి నీళ్లలో ఉండే సహజ చక్కెర కంటెంట్ కారణంగా ఇది రక్తంలో చక్కెరను నిదానంగా పెంచుతుంది. కొబ్బరి నీరు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (ఉఎ) కలిగి ఉండడం వల్ల రక్తంలో చక్కెరను నెమ్మదిగా పెంచుతుంది. అయితే, గ్లూకోజ్ స్థాయిలలో పెరుగుదలను నివారించడానికి కొబ్బరినీళ్ళ విషయంలో జాగ్రత్త పాటించడం అవసరం. ఖనీలివతీవట ః ఎ మధుమేహ రోగులకు కొబ్బరి నీళ్ళతో ప్రయోజనాలు, కానీ కొబ్బరి నీటిలోని ఎలక్ట్రోలైట్లు హైడ్రేషన్‌ను నిర్వహించడంలో సహాయపడతాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా అవసరం. పొటాషియం రక్తపోటును నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మద్దతు ఇస్తుంది. మెగ్నీషియం ఇన్సులిన్ సున్నితత్వానికి సహాయపడుతుంది, గ్లూకోజ్ నియంత్రణకు ప్రయోజనం కలిగిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కొబ్బరి నీళ్లను తాగితే ప్రయోజనాలు ఉంటాయి, కానీ బాగా ఎక్కువగా తాగడం మాత్రం మంచిది కాదు ఇలా ఉంటే కొబ్బరి నీళ్ళు తాగొద్దు కొబ్బరి నీళ్లను తాగిన తర్వాత కూడా చక్కెర స్థాయిలను పర్యవేక్షించటం కూడా అవసరం.కొబ్బరి నీళ్ళను డయాబెటిస్ బాధితులు తీసుకోవాలి అనుకుంటే వైద్యుల సలహా మేరకు తీసుకుంటే మంచిది. డయాబెటిస్ బారిన పడిన, ముఖ్యంగా మూత్ర పిండాల సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు కొబ్బరి నీళ్ళ జోలికి వెళ్ళకుండా ఉంటేనే మంచిది.

# ఈ 'చిన్న అలవాటు' తో షుగర్ అదుపులో – మరెన్నో లాభాలు..!!




చిన్న అలవాటు ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. మారుతున్న కాలంతో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ఆహారంతో పాటుగా జీవనశైలిలో మార్పులతో ఎన్నో అనారోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. కాగా, మన వంటింట్లో వినియోగించే పదార్థాల్లోనే ఎన్నో ఔషధ గుణాలు కలిగినవి ఉన్నాయి. సుగంధ ద్రవ్యాల్లో ఒకటైన సోంపు గింజల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదంలో కూడా ఒక శక్తివంతమైన ఔషధంగా పరిగణిస్తారు. రోజూ సోంపు నీరు తాగటం ద్వారా ఊహించని ఫలితాలు పొందవచ్చు చాలామంది భోజనం తర్వాత కాస్తంత సోంపును నోట్లో వేసుకుంటారు. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. సోంపులో ఉండే ఫైబర్, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. సోంపు నీళ్లు జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా, శరీరంలోని మెటబాలిజంను పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు. సోంపులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను, విష పదార్థాలను బయటకు పంపడానికి సహాయ పడతాయి. సోంపులో పొటాషియం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేసి, రక్తపోటును అదుపులో ఉంచుతుంది. సోంపు నీళ్లు రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరచి, డయాబెటిస్ అదుపులో ఉండటానికి దోహదపడుతుందని చెబుతున్నారు. సోంపు నీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఆరోగ్యరమైన, మెరిసే చర్మానికి దోహదం చేస్తాయి. సోంపు నీరు రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడటం ద్వారా గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. సోంపు శ్వాసకోశంలోని శ్లేష్మం, కఫాన్ని తొలగించడంలో సహాయపడతాయి. సోంపులో విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఉండే ఫైటోఈస్ట్రోజెన్‌లు రుతుక్రమంలో వచ్చే నొప్పిని, తిమ్మిరిని తగ్గించడానికి సహాయపడడంతో పాటు మోనోపాజ్ ఆగిన లక్షణాలు వంటి హార్మోన్ల అసమతుల్యతను తగ్గించటానికి దోహదం చేస్తుంది.



# డయాబెటిక్ ఫుట్.. నిర్లక్ష్యం చేస్తే డేంజర్, కాళ్ళు తీసేసే ప్రమాదం!

భారతదేశంలో డయాబెటిక్ ఫుట్ (మధుమేహ పాదం) ఒక పెద్ద ఆరోగ్యసమస్యగా మారుతోంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుండటంతో, డయాబెటిక్ ఫుట్ వంటి సమస్యలతో బాధపడేవారి సంఖ్య కూడా రోజు రోజుకి పెరుగుతోంది. ఈ పరిస్థితి తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు దారితీయవచ్చు, సకాలంలో చికిత్స చేయకపోతే కాలు తీసివేయాల్సిన పరిస్థితి కూడా రావచ్చు. ఈ ప్రమాదకరమైన పరిణామాలను నివారించాలంటే, దీనిపై సరైన అవగాహన కలిగి, వెంటనే తగిన చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం. డయాబెటిక్ ఫుట్ అంటే ఏమిటి? డయాబెటిక్ ఫుట్ అనేది నరాలు దెబ్బ తినడం వల్ల (న్యూరోపతి), రక్త ప్రసరణ సరిగా లేకపోవడం (పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్) వల్ల వస్తుంది. ఈ సమస్యల కారణంగా ఒకవేళ పాదాలపై చిన్న గాయాలు కూడా త్వరగా మానవు, అంతేకాకుండా ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు పాదాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.



సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ పరిస్థితిని సమర్థవంతంగా అదుపులో ఉంచుకోవచ్చు. డయాబెటిక్ ఫుట్ సమస్యతో డేంజర్ ప్రపంచంలోనే అత్యధిక మధుమేహ వ్యాధిగ్రస్తులు భారతదేశంలో ఉన్నారు. ఇది డయాబెటిక్ ఫుట్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదాన్ని బాగా పెంచుతుంది. అధ్యయనాల ప్రకారం, మధుమేహంతో బాధపడుతున్న ప్రతి 100 మందిలో సుమారు 15 మందికి ఏదో ఒక సమయంలో పాదాలపై గాయాలు వచ్చే అవకాశం ఉంది. డయాబెటిక్ ఫుడ్ సమస్యతో పుండ్లు పడే సమస్య రాకుండా ఉండాలంటే ముందే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం చాలా అవసరం. డయాబెటిస్ ఫుట్ రాకుండా నివారించటానికి మార్గాలివే మధుమేహం ఉన్నవారు తరచుగా పాదాలను పరీక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పాదాలకు సరైన చెప్పులు లేదా బూట్లు ధరించడం, పాదాల పరిశుభ్రతను పాటించడం, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం వంటివి డయాబెటిక్ ఫుట్ రాకుండా నివారించడానికి ముఖ్యమైన మార్గాలు. కనుక డయాబెటిస్ ఉన్నవారు పాదాల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చెయ్యొద్దు. తగ్గాలంటే ఈ చిట్కాలు పాటించండి డయాబెటిస్ ఫుట్ సమస్యల పరిష్కారానికి చెయ్యాల్సిందిదే డయాబెటిక్ ఫుట్ సమస్యలను పరిష్కరించడంలో వైద్యులు, నర్సులు వంటి ఆరోగ్య సంరక్షణ నిపుణుల పాత్ర చాలా కీలకం. వారు రోగులకు తమను తాము ఎలా చూసుకోవాలో మార్గనిర్దేశం చేస్తారు, అవసరమైనప్పుడు తగిన చికిత్స అందిస్తారు. రోగులు, వైద్య బృందం కలిసి పనిచేయడం ద్వారా ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడంతో పాటు, నివారణకు కూడా తోడ్పడుతుంది.

# లిచీ.. ఆరోగ్యానికి మాలచ్చి: తిన్న కొద్దీ తిన బుద్ధవుతుందండి




లిచీ.. వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఎన్నో ఉన్నాయి. ఇందులో పీచు పుష్కలంగా ఉంటుంది. సక్రియ జీర్ణవ్యవస్థకు ఎంతగానో మేలు చేస్తుంది. ఇది ప్రేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సీ అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెరుగుతుంది. ఈ వర్షాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తాయి. ఫైబర్ ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు చాలా అవసరం. ఈ పండులో నీరు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి."ఈ అలవాట్లతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్.. అలెర్ట్" తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం ఉండటం వల్ల బరువు తగ్గడానికి లిచీ తోడ్పడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మం పాలిపోవడాన్ని తగ్గిస్తాయి. అలాగే- అధిక నీటి శాతం.. శరీరాన్ని హైడ్రేట్ ఉంచుతుంది. ఫలితంగా- చర్మం కాంతివంతంగా ఉంటుంది. లిచీలోని విటమిన్ సీ.. మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని దృఢంగా, మృదువుగా, కాంతివంతంగా ఉంచుతుంది. కొల్లాజెన్ చర్మ ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. లీచీలో ఉండే విటమిన్లు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. మంటను తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని పెంపొందించగలవు. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతగానో మంచిది. పొటాషియం సమృద్ధిగా ఉండే లీచీ వంటి పండ్లు శరీరంలోని సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇది రక్తపోటును ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంచడానికి సహాయపడుతుప్రతీ ఐదుగురిలో ఒకరికి డయాబెటిస్ ముప్పు!" లిచీలో కాపర్, ఐరన్ అధికం. ఇవి మన శరీరంలో ఉండే ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి చెందడానికి సహాయపడతాయి. రక్త ప్రసరణను మరింత మెరుగుపరుస్తుంది. అధిక పొటాషియం, తక్కువ సోడియం ఉండటం వల్ల రక్తపోటును అదుపులో ఉంటుంది. హైబీపీ ఉన్న వాళ్లు దీన్ని తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి. ఐరన్, కాపర్, కాల్షియం, ఇతర ఖనిజాలు అధికంగా ఉండటం వల్ల లిచీ.. ఎముకలను ధృడంగా ఉంచగలుగుతుంది. వయస్సు మీద పడుతూ వస్తుండటం వల్ల సహజంగానే ఎముకలు పెళుసుగా మారుతుంటాయి. అలాంటి పరిస్థితిని నివారించడంలో సహాయపడుతుంది లిచీ ఫ్రూట్. ఈ పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి వల్ల కణాలకు కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. ఇది సమగ్ర ఆరోగ్యాన్ని పెంపొందించే అద్భుతమైన ఔషధంగా పని చేస్తుంది. పులుపు, తీపి, వగరు వంటి రుచులు ఉంటాయి లిచీలో. తినడానికీ బాగుంటుంది.

# ఫ్రెంచ్ ఫ్రైస్ లాగిస్తున్నారా - మధుమేహం కొని తెచ్చుకున్నట్లే..!!

ఫ్రెంచ్ ఫ్రైస్. అందరూ ఇష్టపడి తినే ఫాస్ట్ ఫుడ్. వేగంగా తయారై టేబుల్‌పైకి వచ్చేది ఫ్రెంచ్ ఫ్రైస్. ఇవి బంగాళదుంపల నుండి తయారవుతాయి. రుచిగా.. ఇష్టంగా తీసుకునే ఈ ఫ్రెంచ్ ఫ్రైస్ పరిమితికి మంచి తీసుకుంటే మధుమేహం తో పాటుగా ఎన్నో అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకోవటమేనని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రతి వారం మూడు ప్లేట్ల ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం వల్ల టైప్-2 డయాబెటిస్ రిస్క్ 20% పెరుగుతుందని ఒక పరిశోధన వెల్లడించింది. అందరూ అమితంగా ఇష్టపడే ఫ్రెంచ్ ఫ్రైస్ ఎక్కువగా తీసుకోవటం వలన వచ్చే అనారోగ్య సమస్యల పైన తాజా అధ్యయన నివేదిక కీలక అంశాలను వెల్లడించింది. ఉడికించిన లేదా కాల్చిన బంగాళాదుంపలతో అంత ప్రమాదం ఉండదని బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంది. హార్వర్డ్, కేంబ్రిడ్జి యూనివర్సిటీల పరిశోధకులు ప్రారంభంలో మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ లేని దాదాపు 2 లక్షల మంది నుంచి 40 ఏళ్లపాటు సేకరించిన డేటాను విశ్లేషించారు. ఈ క్రమంలో 40 ఏళ్ల తర్వాత వారిలో 22,300 మంది డయాబెటిస్ బారినపడినట్టు నివేదికలో వెల్లడించారు. వారానికి మూడుసార్లు ఫ్రెంచ్ ఫ్రైస్ తీసుకున్న వారిలో మధుమేహం ప్రమాదం 20 శాతం పెరిగిందని గుర్తించినట్టు వెల్లడించారు. అయితే కాల్చిన లేదా ఉడికించిన బంగాళాదుంపలు తీసుకున్న వారికి ఎలాంటి సమస్యా ఎదురు కాలేదని పేర్కొన్నారు. బంగాళాదుంపల స్థానంలో తృణధాన్యాలను ఆహారంగా ఇచ్చినప్పుడు మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గినట్టు కనుగొన్నారు. కానీ.. బంగాళాదుంపలకు బదులుగా అన్నం తీసుకున్నవారిలో మధుమేహం ప్రమాదం పెరిగినట్టు గుర్తించారు. అయితే, పీచు, విటమిన్ సి, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు బంగాళదుంపలో ఉంటాయి. అవి అధిక మొత్తంలో స్టార్చ్ కలిగి ఉంటాయి. వాటి గ్లైసెమిక్ సూచిక కూడా చాలా ఎక్కువగా ఉంటుంది, ఇది మధుమేహం ప్రమాదాన్ని పెంచుతుంది.






# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్



కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు- తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.

# విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు




రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, -ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# నిరంతరాయంగా కాంతారా-2 చిత్రీకరణ

## కొన్ని ప్రమాదాలు యాధృచ్ఛికమన్న నిర్మాత





కన్నడ మూవీగా విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ దక్కించుకున్న చిత్రం 'కాంతారా' ఇప్పుడు ప్రీక్వెల్‌గా రిషబ్‌శెట్టి 'కాంతారా: చాప్టర్1' రూపొందిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. 'కాంతార2' మొదలైనప్పటి నుంచి వరుస ప్రమాదాలు, షూటింగ్‌కు అడ్డంకులు తలెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇదేమైనా శాపమా? అంటూ కన్నడ ఇండస్ట్రీలో టాక్ మొదలైంది. దీనిపై చిత్ర నిర్మాత చలువే గౌడ స్పందించారు. సినిమాకు ఏర్పడిన అవరోధాలపై స్పందించారు. సినిమా షూటింగ్ సందర్భంగా దురదృష్టవశాత్తూ చోటు- చేసుకున్న సంఘటనలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. సెట్‌లో ఒకే ఒక అగ్ని ప్రమాదం జరిగింది. మిగిలినవన్నీ సినిమాకు సంబంధం లేనివని అన్నారు. 2024 నవంబరులో కర్ణాటకలోని కొల్లూరు వద్ద జరిగిన ప్రమాదంలో చిత్ర బృందం గాయాలతో బయటపడింది. అలాగే 2025 జనవరిలో సెట్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు- చేసుకుంది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఆ తర్వాత ఇటీవల రిషబ్ శెట్టి సహా కొంతమంది టీమ్ సభ్యులు త్రుటిలో పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కెమెరాలు, ఇతర పరికరాలు నీటిపాల య్యాయి. ము ఎక్కువగా దట్టమైన అటవీ ప్రాంతంలో చిత్రీకరణలు జరిపాం. ఉదయం 4 గంటలకు నిద్రలేచి, 4.30 కల్లా రెడీ అయి, షూటింగ్ స్పాట్‌కు వెళ్లిపోయే వాళ్లం. ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 6 గంటలకు చిత్రీకరణ మొదలైపోయేది. 80 శాతం సినిమాను నిజమైన ప్రదేశాల్లోనే తెరకెక్కించాం. ఆ షూటింగ్ లొకేషన్స్ అన్నీ నగరానికి వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీనికి తోడు వాతావరణం ఇబ్బంది పెడుతూనే ఉండేది. సమయం వృథా కాకూడదని కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ను వర్షంలోనే తీశాం. వివిధ కారణాల వల్ల షూటింగ్ ఆలస్యమవుతుంటే ఎవరికైనా కోపం వస్తుంది. అయితే, దీనికి ఎవరో ఒకరిని బాధ్యులను చేయలేం. కానీ, వచ్చి ఫుటేజ్ చూసిన తర్వాత మేము సమయాన్ని వృథా చేయలేదని పించిందని అన్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది.






# 14న విడుదలవుతున్న కూలీ, వార్-2

## తెలుగు రాష్ట్రాల్లో యధావిధిగా టిక్కెట్ రేట్లు







కూలీ, వార్ 2 సినిమాలకు తెలంగాణలో టికెట్లు రేట్లు పెంచబోతున్నట్లు సోమవారం సాయంత్రం నుంచి వార్తలు వైరలయ్యాయి. అయితే ఈ నిర్ణయంపై అటు- అభిమానులతో పాటు- మువీ లవర్స్ కూడా తీవ్రంగా తప్పుబట్టారు. డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచి ఈ దోచుకోవడం ఏంటి అని సోషల్ మీడియాలో నిర్మాతలతో పాటు- తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దీంతో టికెట్ ధరలపై నిర్మాతలు వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది. సాధారణ టికెట్ ధరలకే ఈ సినిమా టికెట్‌లను అందుబాటులో ఉంచబోతున్నట్లు- సినీ వర్గాల సమాచారం. దీనికి సంబంధించి అప్‌డేట్ రానుంది. మరోవైపు ఈ రెండు సినిమాల బుకింగ్స్ ఓపెన్ కాబోతున్నాయి. రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న కూలీ సినిమాతో పాటు- హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో రాబోతున్న వార్ 2 చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అయితే ఈ రెండు డబ్బింగ్ సినిమాలకు తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ రేట్లు- పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చినట్లు- వార్తలు వస్తున్నాయి. కూలీ సినిమాకు తమిళనాడులో అత్యధిక టికెట్ ధర రూ.190 రూపాయలు ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో వచ్చేసరికి ఆ ధర దాదాపు రూ.450 నుంచి రూ.500 వరకు వెళుతుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హిందీ నుంచి వస్తున్న డబ్బింగ్ చిత్రం వార్ 2 కి కూడా హిందీలో రూ.250 టికెట్ రేట్లు- ఉండగా.. తెలంగాణలో రూ.400 వరకు ఉండబోతుందని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇవే రేట్లు- కొనసాగితే.. భవిష్యత్తులో ప్రేక్షకులు థియేటర్లకి రావడం మానేసి.. ఓటీటీ- లేదా.. పైరసీ వెబ్‌సైట్‌లకు అలవాటుపడతారని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలి

## సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




విశాఖపట్నం(విజయసారథి):ప్రధానమంత్రి ఆవాస్ యోజన – ఎన్టీఆర్ పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు ప్రాథమికంగా అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అయితే వినియోగం, నిర్వహణ అనేది ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లలో సామగ్రి, ఇతర పరికరాల భద్రత దృష్ట్యా ఈ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ ప్రక్రియపై స్థానిక ఎమ్మెల్యేకు ముందస్తు సమాచారం అందించాలని, తదుపరి పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇల్లు స్వాధీనపరిచిన సమయంలో లబ్ధిదారుల నుంచి సంబంధిత ధృవీకరణ పత్రాన్ని తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో వివిధ అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు రోజువారీ స్టేజ్ అప్డేషన్ జరగాలని, నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని నిర్దేశించారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. స్టేజ్ అప్డేషన్ లో భాగంగా ప్రత్యేక వాహనాల ద్వారా లబ్దిదారులను లేఅవుట్ వద్దకు తీసుకెళ్లి జియో ట్యాగింగ్ చేయించాలని ఆదేశించారు. ఇప్పటికీ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాని, ఆసక్తి చూపని లబ్ధిదారుల విషయంలో గ్రామసభ పెట్టి తీర్మాణాలు చేయాలని, వారి నుంచి సమ్మతి తీసుకొని అధికారిక చర్యలు చేపట్టాలని సూచించారు. నిబంధనల ప్రకారం పట్టాలను రద్దు చేసి, అర్హులైన ఇతర లబ్ధిదారులకు అందజేయాలని చెప్పారు. సమావేశంలో భీమిలి, విశాఖపట్టణం ఆర్డీవోలు సంగీత్ మాధుర్, పి. శ్రీలేఖ, గృహనిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, లేఅవుట్ ఇన్చార్జి అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఈఈ, డీఈలు, ఏఈలు, వర్చ్యువల్ విధానంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చుదిద్దుదాం

## నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞలో భాగంగా జిల్లా కలెక్టర్ పిలుపు



విశాఖపట్టణం(విజయసారథి):విశాఖపట్టణాన్ని మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చుదిద్దుదామని, ఈ మహా యజ&జంలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజలు, యువత సమష్టి కృషి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్దేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చేత జిల్లా కలెక్టర్ నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. యువత ఏ దేశానికైనా ప్రధాన శక్తి, దేశ అభివృద్ధిలో వారి పాత్ర ముఖ్యమైనది, మాదక ద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో యువత పెద్ద సంఖ్యలో చేరాలి అనే సారాంశాన్ని చదివి వినిపించారు. మన కుటుంబ సభ్యులు, స్నేహితులే కాకుండా మనం కూడా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె. కవిత, ఈగల్ విభాగం సీఐ కల్యాణి, గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ ప్రతినిధి ఉమారాజ్, ఎన్.సి.బి. అధికారులు, సీడ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకోడూరు మండలం లో కలెక్టర్ పర్యటన

సిద్దిపేట ఆగస్టు 13, చిన్నకోడూరు మండలం లో కురిసిన వర్షాలు రోడ్లపై నీరు చేరిన పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు చిన్న కోడూరు గ్రామంలోనీ బ్రాహ్మణ చెరువు మత్తడి దూకుతూ నీరు లో లెవెల్ వంతెన పై నుండి వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి ఉధృతి పెరిగితే రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు తెలిపారు. స్థానిక అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని సూచించారు. చిన్నకోడూరు వద్దగల రైల్వే బ్రిడ్జి కింద అండర్ పాస్ లో పూర్తిగా నీట మునిగిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీరు పూర్తిగా వెళ్లే వరకు రాకపోకలు నిలిపివేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి పక్కన తాత్కాలికంగా బీటీ రోడ్ వెయ్యాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని ఆదేశించారు. మండలంలోని చౌదారం, మేడిపల్లి గ్రామంలోని పలు పురాతన వంతెనలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# పంద్రాగస్టు వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

## ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

అనంతపురం(విజయసారథి):జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఈనెల 15న జరిగే 79 వ భారతస్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అధికారులనుఆదేశించారు. బుధవారం సాయంత్రం ఏ .ఆర్. ఏ ఎస్ పి ఇలియాజ్ బాషా,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ తో కలిసి అనంతపురం పోలీస్ పెరేడ్ మైదానం లోజరిగేకార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పనులనుపరిశీలించారు.తొలుత పోలీసు కవాతు తదితర రిహార్సల్స్ లో పాల్గొన్నారు. అలాగే మైదానంలో ఇప్పటివరకు జరుగుతున్న పనుల గురించి అధికారుల ద్వారా ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు శుక్రవారం ఉదయం 9 – 02 గంటలకు మన జిల్లా వాసి అయిన రాష్ట్ర ఆర్థిక ,ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రివర్యులు గౌరవ మాన్యశ్రీ పయ్యావుల కేశవ్ పాల్గొని జాతీయ పతాకావిష్కరణ గావిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఇన్చార్జ్ కలెక్టర్ కోరారు. ఈ నేపథ్యంలో వేడుకలకు సంబంధించి పకడ్బందీగా అవసరమైన అన్ని ఏర్పాట్లను పక్కాగా రేపటిలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా దేశభక్తి ఉట్టిపడే విధంగా కార్యక్రమాల నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు . అలాగే పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందువేదిక అలంకరణ, పోలీస్, ఎన్ .సి.సి. హోంగార్డుల పెరేడ్ నిర్వహణ, జాతీయ పతాకావిష్కరణ ఏర్పాటు చర్యలు, ప్రోటోకాల్, పోలీసు బందోబస్తు అంశాలపై జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆహ్వాన పత్రికల పంపిణీ, నిరంతర విద్యుత్ సరఫరా, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య పనులు, ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ స్థలం ఏర్పాటు, బారి కేడింగ్, మొబైల్ టాయిలెట్ల ఏర్పాట్లు, వైద్య ప్రథమ చికిత్స శిబిరం ఏర్పాటు, పి.టి.సి. బ్యాండ్ ఏర్పాటు ,విశిష్ట సేవలు అందించిన వారికి ప్రశంస పత్రాల ప్రదానం తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు తెలియజేసే విధంగా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా శాఖకటాల ప్రదర్శన మరియు స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని, వివిధ పాఠశాలల విద్యార్థుల ద్వారా దేశభక్తిని పెంపొందించే విధంగా జాతీయసమైక్యత పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆయా శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం ప్రారంభం నుండి జాతీయ గేయం ముగింపు వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా ముందస్తు జాగ్రత్త



చర్యలు తీసుకుని రెవెన్యూ పోలీసు తదితర శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, మల్లికార్జున, డి ఐ పి ఆర్ ఓ బాల కొండయ్య, హౌసింగ్ పిడిశైలజ,డీఎస్ఓవెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఈ ఈ రమేష్ డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, జిల్లా వ్యవసాయఅధికారిఉమామహేశ్వరమ్మ, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్,ఏపీఎంఐపీ పిడీ రఘునాథ్ రెడ్డి,తహసీల్దార్లు హరికుమార్, మోహన్ రావు, మహబూబ్ భాష, ఆర్ట్స్ కళాశాల ఎన్ సి సి మరియు డా. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఏయూవైఎస్ఏ ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్స్ కళాశాల సహకారంతో 1.1 కిలోమీటర్ల జాతీయ పతాక ర్యాలీ



## – ర్యాలీలో పాల్గొన్న కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, డి.ఈ.ఓ శ్యామ్యూల్ పాల్ కర్నూలులో నిర్వహించిన 1.1 కిలోమీటర్ల జాతీయ పతాక ర్యాలీ "వరల్డ్ రికార్డ్స్ ఇండియా" లో స్థానం దక్కించుకుంది. అందరికి ఆదర్శం ఆ ఐఏయూవైఎస్ఏ యువత

కర్నూలు(విజయసారథి):79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 1.1కిలోమీటర్ పొడవు ఉన్న జాతీయ జెండాను ఐఏయూవైఎస్ఏ (ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్స్ కళాశాల యాజమాన్యం సహకారంతో జాతీయ పతాక ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ యువత మదిలో ఎప్పటికి నిలిచిపోయేలా 1.1 కిలోమీటర్ జాతీయ పతాకం ఏర్పాటు చేసి దేశ భక్తిని చాటేలా యువ స్వచ్ఛంద సేవా సంస్థ ఐఏయూవైఎస్ఏ సేవలను మరియు కర్నూలులో ఎంతో మంది యువతకి విలువలతో కూడిన విద్యను అందిస్తున్న సెయింట్ జోసెఫ్స్ కళాశాల డీన్ అడ్మిన్ శౌర్యల్ రెడ్డి వారి సహకారాన్ని ప్రశంసించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్, ఎస్.టి.జోసెఫ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శాంత, వైస్ ప్రిన్సిపాల్ సి.వి.సత్య నారాయణ, గ్లోబల్ టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. ఖాజా మాలిక్, శ్రీఆదిత్య విద్యా నిలయం పాఠశాల కరెస్పాండంట్ బి.వాసుదేవయ్య తో కలిసి ర్యాలీని ప్రారంభించారు. దాదాపు 3 వేల మందికి పైగా యువత పాల్గొని వారి దేశ భక్తిని చాటుకున్నారు. దేశ నాయకులు, అమరవీరుల వేషాలతో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సి ఐ నాగరాజ రావు, ఐఏయూవైఎస్ఏ అధ్యక్షులు తిరుమల ఋషి, సెక్రటరీ మహేందర్, సోషల్ ప్రెసిడెంట్ ఈడిగ బుద్ధి రాజ్ గౌడ్, కర్నూలు ఐఏయూవైఎస్ఏ అధ్యక్షులు ఎస్.హుస్సేన్ బాషా, కోర్ టీం సభ్యులు సేవ ధార, వంశీ, డా.శ్రావణి, ఈశ్వర్, ఐఏయూవైఎస్ఏ సభ్యులు, సామాజిక వేత్తలు మధు, శ్రీరాములు, సెయింట్ జోసెఫ్స్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర ఉపాధ్యాయులు, యూత్ రెడ్ క్రాస్, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో కర్నూలులో నిర్వహించిన 1.1 కిలోమీటర్ల జాతీయ పతాక ర్యాలీ "వరల్డ్ రికార్డ్స్ ఇండియా" లో స్థానం దక్కించుకుందని ఆ సంస్థ సి.ఈ.ఓ. పవన్ కుమార్ సోలంకి ప్రకటిస్తూ ధ్రువీకరణ పత్రాన్ని సైతం ఐఏయూవైఎస్ఏ ప్రతినిధులకు అందించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలి

## వర్షం వచ్చినా ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

## ఏర్పాట్లపై తుది విడత సమీక్ష చేసిన జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్

విశాఖపట్టణం(విజయసారథి):పటిష్ట ఏర్పాట్లు చేయటంతో పాటు అధికారులంతా సమన్వయం వహించి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం జరగనున్న వేడుకల నేపథ్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం సాయంత్రం ఏర్పాట్లపై తుది విడత సమీక్ష చేశారు. ఇప్పటి వరకు జరిగిన ఏర్పాట్లపై ఆరా తీయటంతో పాటు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శకటాలు, స్టాళ్లు, సీటింగ్ ఏర్పాట్లలో జాగ్రత్త వహించాలని, ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. ఒక వేళ వర్షం వచ్చినా కార్యక్రమ నిర్వహణకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు చెప్పారు. వాటర్ ప్రూఫ్ టెంట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మైదానాన్ని అన్ని రకాలుగా సిద్ధం చేయాలని, బాగా రోలింగ్



చేయాలని, వర్షం వచ్చినట్లయితే చిన్నసైజు చిప్స్ ను వేసేందుకు వీలుగా అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.వేడుకలకు వచ్చే అతిథులకు, సాధారణ పౌరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని జేసీ సూచించారు. పైలట్ వెహికల్ ను ముందుగానే తనిఖీ చేసుకోవాలని, ట్రయిల్ రన్ వేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలీస్ బ్యాండ్, గౌరవ వందనం సమర్పించే పరేడ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, ముందుగా శిక్షణ ఇవ్వాలని చెప్పారు. స్టేజీ డెకరేషన్, శానిటేషన్, సర్టిఫికేట్ల తయారీ, మెమోంటల రూపకల్పన తదితర అంశాల్లో జాగ్రత్తగా వ్యవహరించి నిర్ణీత సమయం కంటే ముందుగానే పనులను పూర్తి చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని, పాటల నిడివి తగ్గించాలని సూచించారు. ప్రణాళికా విభాగం, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, విద్యా, వైద్యారోగ్య, గృహ నిర్మాణ, పర్యాటక, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నగదు పంపిణీ పథకాలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని, మత్స్యశాఖ, డీఆర్డీఏ, ప్రాథమిక రంగాలకు చెందిన శాఖలు, యూసీడీ, సమాచార శాఖ ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేయాలని జేసీ సూచించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా కిర్లంపూడి మండల పరిషత్ సమావేశం

కిర్లంపూడి(విజయసారథి):కిర్లంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కిర్లంపూడి ఎంపీపీ తోట సూర్యనారాయణమూర్తి ( రవి) అధ్యక్షతన బుధవారంసాయంత్రం కిర్లంపూడి మండల పరిషత్ సమావేశం హాల్లో జరిగింది. ముందుగా సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి సుధామాధురి సమావేశంలో తమ నివేదిక వివరించారు. అనంతరంవిద్య, మెడికల్, ఇంజనీరింగ్, ఉపాధి హామీ ,పశుసంవర్ధక, ఐసిడిఎస్, విద్యుత్,ఆర్అండ్ బి,మత్స్యశాఖ ల అధికారులు సమావేశంలో తమ నివేదికను సమావేశంలో వివరించారు. అయితే ప్రతి సమస్యపై ఒకరిద్దరు సభ్యులు తప్ప మిగతా సర్పంచ్ లు గాని, ఎంపీటీసీ లు గాని తమ గ్రామాల్లో సమస్యలపై అధికారుల ను అడిగిన పాపాన పోలేదు. ముఖ్యంగా మండలంలోగోనేడ గ్రామానికి చెందినఎంపీటీసీ ల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ గత ప్రభుత్వంలో నిర్మించిన ప్రభుత్వ భవనాలు పూర్తి స్థాయిలో నిర్మించకపోవడంతోవాటిని సంబంధిత అధికారులు పట్టించుకోవడంతో పలు గ్రామాల్లో అసంతృప్తి గా ఉన్న భవనాలలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని మండలఇంజనీరింగ్ అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై అధికారులు సమస్యను పై అధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.అలాగే పలు గ్రామాల్లోవిద్యుత్ స్తంభాలు కొరత ఉందని నూతనంగా వేయాలని సమావేశం దృష్టికి సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో బి. హరికృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో ఎన్. సత్య ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ కే. సాయి కిరణ్ ,వీరవరంసొసైటీ చైర్మన్ తోట గాంధీ, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్లచిన్నబాబు, ఎలక్ట్రికల్ ఏ ఈ గంగమ్మ ,డి ఈ వై. ఉమా శంకర్ ,మండల ఇంజనీరింగ్ అధికారి నారాయణ మరియు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు(విజయసారథి):సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 4 వ తేదీన వినాయక నిమజ్జన ఉత్సవం సందర్భంగా ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో బుధవారం జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు..సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఉత్సవ నిర్వహణ కు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.. శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనానికి ముందు రోజు నుండి మద్యం అమ్మకాలు జరగకుండా డ్రై డే పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. కెసి కెనాల్ లో నీటి ప్రవాహం నిమజ్జనానికి తగినట్లుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనానికి తగినన్ని క్రేన్ కు, డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..క్రేన్ లకు ఫిట్నెస్ ఉందా లేదా చెక్ చేసి సర్టిఫై చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు..నిమజ్జన మార్గంలో కిందకు వేలాడి ఉన్న కరెంట్ తీగలు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..ఘాట్ల వద్ద లైఫ్ జాకెట్ లు, బోట్లు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండే విధంగా మత్స్య శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లైఫ్ జాకెట్, ఫైర్ వెహికల్స్, లైఫ్ బాయ్స్, రెస్క్యూ టీమ్ లను కూడా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాని అగ్నిమాపక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఘాట్ల వద్ద అంబులెన్స్, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ని అదేశించారు. అలాగే పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..నిమజ్జనం సమయంలో కేబుల్ వైర్లు తగలకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..కర్నూలు ఆర్డీఓ,మున్సిపల్ కమిషనర్, డీఎస్పీ నిమజ్జన మార్గాన్ని పరిశీలించి, సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు అన్ని ప్రాంతాల్లో నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ...జిల్లాలో అన్ని ప్రాంతాల్లో జరిగే నిమజ్జనోత్సవానికి పోలీస్ శాఖ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తుందని తెలిపారు..వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు..పర్మిషన్ ఇచ్చిన విధంగా మండపాల ఏర్పాటు, నిమజ్జనం జరిగేలా చూడాలన్నారు..వినాయక మండపాలలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు...ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రోడ్లపై వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం సందర్భంగా ప్రభుత్వపరంగా తీసుకోవలసిన పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశం లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ,అడిషనల్ ఎస్ పి హుసేన్ పీరా, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, కర్నూలు ఆర్డీఓ సందీప్ నాయక్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, డీఎస్పీ బాబూ ప్రసాద్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఉమాపతి, డి ఎం అండ్ హెచ్ ఓ శాంతి కళ, డిటిసి శాంత కుమారి ఇతర జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, కర్నూలు జిల్లా గణేష్ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి గోరంట్ల రమణ, కర్నూలు నగర అధ్యక్షులు రంగస్వామి, కార్యదర్శి గిరిరాజు వర్మ, జిల్లా సమన్వయ కార్యదర్శి నాగఫణి శాస్త్రి, సహ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పత్తికొండ నుంచి గోవర్ధన్, ఆదోని నుండి నీలకంత, కోడుమూరు నుండి కిరణ్,నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న స్వాతంత్ర్య వేడుకలకు మంత్రిని ఆహ్వానించిన ఆర్డీఓ



తిరుపతి(విజయసారథి):రాబోయే ఆగస్టు 15న తిరుపతి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించేందుకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని ఆర్‌డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్ రెడ్డి , మంత్రి ఆనం కి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు.మంత్రి ఆనం ఆహ్వానం స్వీకరిస్తూ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా నింపేలా ఈ వేడుకలు జరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్



నంద్యాల (విజయసారథి):నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ మొదలు కొని కార్యక్రమం ఆద్యంతం వరకు చేస్తున్న ఏర్పాటులను జెసి పరిశీలించారు. వేదిక బ్యాక్ డ్రాప్, పోలీస్ సాయిద దళాల మార్చి ఫాస్ట్ ను స్వాతంత్ర సమర యోధుల సన్మానం తదితర ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. డి ఆర్ డి ఏ, డ్వామా వ్యవసాయం, స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానం, సూక్ష్మ సేద్యం సివిల్ సప్లైస్, జిల్లాలోని తదితర శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే ఛాయా చిత్ర ప్రదర్శనలు, అధికారులకు, విఐపి లకు గ్యాలరీల ఏర్పాటు మంచినీటి వసతి వాహన పార్కింగ్ వంటి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు అన్ని విధాల సహకరిస్తాం

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

## శాసనసభ్యులు గొండు శంకర్




శ్రీకాకుళం(విజయసారథి):జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హామీ ఇచ్చారు. జిల్లా ఏర్పడి75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా స్థానిక నాగావళి హోటల్లో బుధవారం నిర్వహించిన పారిశ్రామికవేత్తల సదస్సు లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భూ సమస్య లేదని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన దరఖాస్తులు సమర్పిస్తే ఏపీఐఐసీ ద్వారా భూముల కేటాయింపు చేస్తామని తెలిపారు. అదేవిధంగా విశాఖపట్నం నుంచి బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, భోగాపురం నుంచి మూలపాడు పోర్ట్ వరకు ఆరు లైన్ల రహదారి నిర్మాణం జరగనున్నందున, సుమారు 193 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్నందున, ఆయా కారిడార్ల వెంబడి పరిశ్రమల నెలకొల్పితే పారిశ్రామికవేత్తలకు ఆదాయంతో పాటు జిల్లా అభివృద్ధికి, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు అవకాశం ఉంటుందని వివరించారు. అదేవిధంగా పరిశ్రమల స్థాపనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల ప్రవేశపెట్టాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పారిశ్రామిక దారులకు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే జిల్లాలో తయారవుతున్న రెడీమేడ్ ఉత్పత్తులకు వాల్యూ ఆడ్ చేయడం ద్వారా మరింత మెరుగైన పర్సన్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. అదేవిధంగా పలాసలో జీడిపప్పు ఉత్పత్తులు, తీరప్రాంతమందు ఆక్వా కల్చర్ ఉత్పత్తులు, జిల్లాలో అధికంగా లభిమయ్యే మామిడి, పనస, జీడి మామిడి తదితర ఉత్పత్తులకు విలువలను జోడిస్తే నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయవచ్చన్నారు. భూమి కేటాయింపును పూర్తి అభివృద్ధి, పాక్షిక అభివృద్ధి, ప్లయిన్ ల్యాండ్ విధానాలలో పారిశ్రామికి వ్యక్తులకు అవసరమైన విధంగా అందజేస్తామన్నారు. ప్రభుత్వ ఖాళీ భవనాలను కూడా తాత్కాలికంగా అందిస్తామని తెలిపారు. ప్రైవేట్ భూములను సైతం పారిశ్రామిక వేత్తలు కొనుగోలుకు సహకరిస్తామని తెలిపారు.స్థానిక శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ, 2047 స్వర్ణాంధ్ర సాధన స్థాపనకు లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సమయానికి శ్రీకాకుళం జిల్లా మొదటి ఐదు స్థానాలలో ఒకటిగా ఉండాలన్న ఆకాంక్షకు పరిశ్రమల ఏర్పాటు అవసరమన్నారు. సెప్టెంబర్ నాటికి మూలపేట పోర్ట్ పూర్తయ్యే అవకాశం ఉందని, కార్గో టెర్మినల్ ఏర్పాటుకు అధ్యయనం జరుగుతోందని వాటి వల్ల పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. కళింగపట్నం పోర్ట్ లో పాసింజర్ జెట్టి, మరో రెండు మినీ జెట్టీలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతంలో కార్మిక సమస్య లేదని, అంతరాష్ట్ర రహదారి సదుపాయం ఉందని పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తే సహకారం అందిస్తామని వివరించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ అహమ్మద్ ఫర్మాన్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్, డి ఆర్ ఓ ఎం. వెంకటేశ్వరరావు, డిఐసి జనరల్ మేనేజర్ జి యం శ్రీధర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మురళీమోహన్, టూరిజం అధికారి నారాయణరావు, సుమారు 50 మంది పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న తిరుపతి జిల్లా తారకరామా స్టేడియం నందు జరగబోయే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి గౌరవ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి(విజయసారథి):ఆగస్టు 15న తిరుపతి జిల్లా తారకరామా స్టేడియం నందు జరగబోయే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించేందుకు దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి గౌరవ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు రానున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. 14వ తేదీన తాడేపల్లి నుండి రోడ్డు మార్గాన బయలుదేరి తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేసి తదుపరి ఆగస్టు 15 తేదీన ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి తర్వాత ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు పద్మావతి అతిథి గృహము నుండి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయం నుండి ఫ్లైట్లో గంగవరం చేరుకొని అక్కడి నుండి రోడ్డు మార్గాన తాడేపల్లి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బాలికల సంరక్షణ గృహానికి నేవీ వెల్ఫేర్ అసోసియేషన్ చేయూత

## గదులకు సున్నాలు వేయించటంతో పాటు పలు రకాల వస్తువులు వితరణ

విశాఖపట్టణం(విజయసారథి):చినగదిలిలోని బాలికల సంరక్షణ (జువైనల్ హోం ఫర్ గర్ల్స్) గృహానికి నేవీ వెల్ఫేర్ ఒ వెల్నెస్ అసోసియేషన్ చేయూత అందించింది. సేవా కార్యక్రమాల్లో భాగంగా గదులకు సున్నాలు వేయించటంతో పాటు అక్కడ ఉండే బాలికల అసవరాల దృష్ట్యా పలు రకాల వస్తువులను వితరణ చేసింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో అక్కడ ఉండే బాలికలకు పోటీలు నిర్వహించి బహుమతులుగా ఇచ్చేందుకు గాను కొన్ని రకాల వస్తువులను సమకూర్చింది. ఈ క్రమంలో బుధవారం నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేసన్ సభ్యులు చినగదిలిలోని బాలికల సంరక్షణ గృహాన్ని సందర్శించి అక్కడి అవసరాలకు తగ్గట్లు ఆర్వో ప్లాంటు, ఫ్రిడ్జ్, బాలికలకు నాప్ కిన్స్, దుస్తులు తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో సంరక్షణ గృహ సూపరింటెండెంట్ సీహెచ్ నయోమి, వైద్యురాలు డా.శోభారాణి, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రేఖ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించండి

## పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల(విజయసారథి):జిల్లాలోని ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో కూడిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ నెల 27వ తేదీ జరిగే వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. పర్యావరణానికి హాని కలవకుండా రసాయనాలతో చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రసాయనాలతో చేసిన విగ్రహాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం వల్ల పర్యావరణానికి పెను నష్టం వాటితోందన్నారు. పిఓపి విగ్రహాల తయారీలో ఉపయోగించే జిప్సం సల్ఫర్ మెగ్నీషియం మరియు సీసం వంటి రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవి ఇవి సాధారణంగా నీటిలో త్వరగా కరగవని వాటి ప్రభావం మానవుల



పైనే కాకుండా మొక్కలు మరియు జంతువులపై కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. రసాయనాలు కలిపిన నీటిలో ఊపిరితిత్తుల సమస్యలు, కంటి సమస్యలు మరియు మరణాలు కూడా సంభవిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు పిఓపి తో చేసిన వినాయక విగ్రహాలకు బదులు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలన్నారు.ఈనెల 25వ తేదీ 2 వేల వినాయక విగ్రహాలు పంపిణీ.వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నంద్యాల కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన కల్పిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, ఏఈఈ రామకృష్ణ, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులానికి చెందిన యువత కు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ

విశాఖపట్నం(విజయసారథి):ఎస్. సి. కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్డిసి)మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసి) ద్వారా నాక్ శిక్షణా కేంద్రం, మహారాణిపేట , విశాఖపట్నం లో డిజిటల్ మార్కెటింగ్ అసిస్టెంట్ కోర్స్ నందు ప్రధానమంత్రి అనుశ్చిత్ జాతి అభ్యుదయ యోజన (పి యం - ఏజెఏవై) పథకం క్రింద షెడ్యూల్డ్ కులానికి చెందిన యువత కు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది. పదవ తరగతి చదివి,18సం.ల నుండి 45 సం. ల వరకు వయోపరిమితి గల వాఅ అభ్యర్థులు అర్హులు. సీట్లు పరిమితం. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్దతిలో ఉండును. శిక్షణా కాలంలో ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు, స్టేషనరీ కూడా ఉచితంగా అందజేస్తారు. శిక్షణానంతరం ప్రభుత్వ సర్టిఫికెట్ జారీ చేసి, సంబంధిత రంగంలో ఉపాధి కల్పించబడును.పూర్తి వివరాలకు సంప్రదించండి. 79895 72891లేదా 83090 59974.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com